

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 16, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




## ఆదివాసీల సాంప్రదాయాలకి ప్రతీకగా
# గుడి నిర్మాణం...

### యుద్ధ ప్రాతిపదికన గుడి నిర్మాణం.. గిరిజనుల ఆరాధ్య దైవం అమ్మవార్ల చరిత్ర తెలిసేలా చర్యలు : మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : గత కొద్ది రోజులుగా మేడారం సమ్మక్క సారలమ్మల గద్దెలు, దేవాలయ ప్రాంగణం ఆదివాసి సాంప్రదాయాలకు అనుగుణంగా ఆధునీకరణకు పూజారులు,గిరిజన సంఘాల పెద్దలతో మంతనాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సమ్మక్క సారలమ్మ గద్దెలపై రాజకీయం చేస్తున్నారని ఆరోపణలు చుట్టు ముట్టాయి. సాంప్రదాయాలకు విరుద్ధంగా ఆలయ నిర్మాణం చేపడుతున్నారా అనే ప్రశ్నలు అనేకమంది లేవనెత్తారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనలు,సలహాలతో ఆదివాసి సాంప్రదాయాలకి అద్దం పటేలా మేడారం మాస్టర్ ప్లాన్ అమలు చేస్తున్నారని మంత్రి సీతక్క హైదరాబాద్ వేదికగా ప్రకటించారు. అయినా కొందరు రాజకీయ దురుద్దేశంతో ఈ అంశాన్ని రాజకీయంగా రచ్చ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో సోమవారం మేడారంలో మంత్రి సీతక్క నిర్వహించిన సమావేశం ప్రత్యేకతను సంతరించుకుంది.

2లో



2లో

# మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడి

పోలీసుల అరెస్టు, తోపులాట

మంత్రి ఇంటి ఎదుట మూడు గంటల పాటు మహా ధర్నా

ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి

సిఐటీయు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్

## గోదావరినే నమ్ముకొని
# జీవిస్తున్నాం..!



కాళేశ్వరం, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన ముమ్మడి రాకేష్ విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన అతను మూడు సంవత్సరాలుగా కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద బ్రాహ్మణులతో కలిసి శ్రాద్ధకర్మ పూజలు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో కాళేశ్వరం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు త్రివేణి సంగమం వద్ద శ్రాద్ధ కర్మ పూజలు నిర్వహిస్తున్న బ్రాహ్మణుల దగ్గరికి వెళ్లి మేము వైష్ణవ కులానికి చెందిన వాళ్ళం. మీరు నిర్వహిస్తున్నటువంటి శ్రాద్ధ కర్మ కార్యక్రమాలలో మాకు వాటా కావాలని బ్రాహ్మణులను డిమాండ్ చేశారు.

- అర్ధాంతరంగా పూజలకు రావద్దని చేసినట్లు వెల్లడి..
- మనస్థాపంతోనే ఆత్మహత్యయత్నానికి పాల్పడిన పురోహితుడు..!
- పెట్రోల్ బాటిల్‌తో వాటర్ ట్యాంక్ పైకెక్కిన వైనం
- శ్రాద్ధకర్మ పూజలకు నిరాకరణతోనే ఘటన
- పొట్టకొట్టె ప్రయత్నం చేయడంతో ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు వెల్లడి..
- ఎస్సై, బ్రాహ్మణ పెద్దల హామీతో దిగివచ్చిన బాధితుడు..

2లో



## జిల్లాలో విచ్చలవిడిగా
# వడ్డీ వ్యాపారం

### అధిక వడ్డీలతో సామాన్యులు విలవిల

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో విచ్చలవిడిగా వడ్డీ వ్యాపారం కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. లెక్కకు మించి వడ్డీ వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని తద్వారా అధిక వడ్డీలతో జిల్లాలో సామాన్యులు విలవిలలాడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో కేవలం ఒక్కరిద్దరు మాత్రమే వడ్డీ వ్యాపారస్థులు ఉండేవారని ఇప్పుడు దానికి విరుద్ధంగా కాలనీకొకరు తయారై సామాన్యులను పీడించుకు తింటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



2లో

# ఆదివాసీల సాంప్రదాయాలకి ప్రతీకగా గుడి నిర్మాణం : మంత్రి సీతక్క

## యుద్ధ ప్రాతిపదికన గుడి నిర్మాణం.. గిరిజనుల ఆరాధ్య దైవం అమ్మవార్ల చరిత్ర తెలిసేలా చర్యలు...

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

గత కొద్ది రోజులుగా మేడారం సమ్మక్క సారలమ్మల గద్దెలు, దేవాలయ ప్రాంగణం ఆదివాసి సాంప్రదాయాలకు అనుగుణంగా ఆధునీకరణకు పూజారులు,గిరిజన సంఘాల పెద్దలతో మంతనాలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో సమ్మక్క సారలమ్మ గద్దెలపై రాజకీయం చేస్తున్నారని ఆరోపణలు చుట్టుముట్టాయి. సాంప్రదాయాలకు విరుద్ధంగా ఆలయ నిర్మాణం చేపడుతున్నారా అనే ప్రశ్నలు అనేకమంది లేవనెత్తారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనలు,సలహాలతో ఆదివాసి సాంప్రదాయాలకి అద్దం పటేలా మేడారం మాస్టర్ ప్లాన్ అమలు చేస్తున్నారని మంత్రి సీతక్క హైదరాబాద్ వేదికగా ప్రకటించారు. అయినా కొందరు రాజకీయ దురుద్దేశంతో ఈ అంశాన్ని రాజకీయంగా రచ్చ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో సోమవారం మేడారంలో మంత్రి సీతక్క నిర్వహించిన సమావేశం ప్రత్యేకతను సంతరించుకుంది.గిరిజన పూజారులు, ఆర్కిటెక్, దేవాదాయ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. , ఎస్పీ డాక్టర్ శబరీష్ ,పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావులతో కలిసి మంత్రి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రకృతిలో మమేకమైన వనదేవతలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల ఆచారాలు, గిరిజన సాంప్రదాయాలు దెబ్బ తినకుండా మేడారంలోని అమ్మవార్ల గద్దెలను సుందరంగా తీర్చిదిద్దుతామని, యుద్ధ ప్రాతిపదిక పై గుడి నిర్మాణ ఏర్పాట్లు చేసి భక్తులకు అందుబాటులో తేస్తామని మంత్రి సీతక్క తెలిపారు.గిరిజనుల ఆచారాలు సాంప్రదాయాలను చాటి చెప్పేలా పూజార్ల అభిప్రాయం మేరకే నూతన గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని ఆమె స్పష్టం చేశారు. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుందిన సమ్మక్క సారలమ్మ జాతరలో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, గుడి ప్రాంగణాన్ని మార్పులు చేర్పులు చేయడంలో గత కొద్ది రోజులుగా పూజారులతో సమావేశం అవుతున్నామని అన్నారు.సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు గోత్రాల ప్రకారం గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని, దీనిపై గతంలోనే ముఖ్యమంత్రి సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంత డబ్బు ఖర్చయినా వెయ్యి సంవత్సరాలు పాటు నిలిచిపోయేలా నిర్మాణం ఏర్పాట్లు జరగాలని ఆదేశించారని, గుడి



గొప్పతనంతో పాటు భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారని తెలిపారు. చిన్న గద్దెల మార్పిడి వలన అపచారం జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయా పూజారుల అభిప్రాయం మేరకే పనులతో కొనసాగుతాయని,గద్దెల ప్రాంతాన్ని 20 ఫీట్ల వెడల్పుతో 80 ఫీట్ల పొడుగుతో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ పై అపారమైన నమ్మకం ఉన్న రేవంత్ రెడ్డి మా ప్రభుత్వం అధికారం రావడానికి పాదయాత్ర అమ్మవారి సన్నిధి నుండే ప్రారంభించారని, తల్లుల దీవెనల కోసం జాతరకు ముందు జాతర సమయంలో అమ్మవార్ల ఆశీస్సుల కోసం మేడారం రానున్నారని అన్నారు.వనదేవతల చరిత్ర ప్రతిభంభించేలావందల రూపాలను పూజారులు గుర్తించి ప్రతిపాదించారని, వాటిని పరిశీలించి గుడి చుట్టూ ఏర్పాటు చేయబోతున్నామని, నూతన గుడి నిర్మాణం భక్తులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు మాట్లాడుతూ గుడి నిర్మాణం చేస్తామని పాలకులు హామీ ఇవ్వడంతోనే తాము అనుమతి ఇస్తున్నామని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్మాణ పనులు పూర్తి చేయడానికి సహకరిస్తామని అన్నారు. నూతన గుడి నిర్మాణం ఏర్పాట్లపై పలు సంఘాల నాయకుల ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, ఈ ఓ వీరస్వామి, గిరిజన పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విచ్చలవిడిగా వడ్డీ వ్యాపారం

## అధిక వడ్డీలతో సామన్యులు విలవిల

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలో విచ్చలవిడిగా వడ్డీ వ్యాపారం కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. లెక్కకు మించి వడ్డీ వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని తద్వారా అధిక వడ్డీలతో జిల్లాలో సామాన్యులు విలవిలలాడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో కేవలం ఒక్కరిద్దరు మాత్రమే వడ్డీ వ్యాపారస్థులు ఉండేవారని ఇప్పుడు దానికి విరుద్ధంగా కాలనీకొకరు తయారై సామాన్యులను పీడించుకుతింటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొంతమంది సామాన్యుల అవసరాలను ఆసరా చేసుకొని 100కు రూ.5నుండి 10చొప్పున అధిక వడ్డీలకు పాల్పడుతున్నారు. చిట్టీలలో రోజువారి, వారం, నెల చిట్టీలను ఏర్పాటు చేసుకొని వీది వ్యాపారులను టార్గెట్ చేసుకొని వారికి ఉదయం ఇచ్చి సాయంత్రం వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అత్యంత అవసరం ఉన్న వారిని ఆసరగా చేసుకొని వారి వాహనాలను తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతేగాక కొంతమంది ఉద్యోగులు తమ అవసరాలను బట్టి సర్వీస్ బుక్‌లను తాకట్టు పెట్టి అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం. అదేవిధంగా చిట్టీలు నడిపేవారిలో అధికంగా ప్రభుత్వ ఉపాద్యాయులు ఉండడం గమనార్హం. వడ్డీ వ్యాపారంలో ఒకే కుటుంబానికి చెందిన వారు అధిక వడ్డీలకు ఇచ్చి సమయానికి కట్టకపోతే వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ వారి నుండి వస్తువులను లాక్కొన్న సంఘటనలు జిల్లాలో అనేకం ఉన్నాయి. మరికొంతమంది వడ్డీ వ్యాపారులు తాము వడ్డీకి ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వని వారి ఇంటిమీదకు మనషులతో వెళ్లి దౌర్జాన్యాలకు పాల్పడిన సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు గుసగుసలాడుతున్నారు. గతంలో జిల్లా ఉన్నతాధికారి వడ్డీ వ్యాపారస్థులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరిగింది. ఇంతా జరిగిన వడ్డీ వ్యాపారస్థుల ఆగడాలు మాత్రం ఆగడం లేదని రోజురోజుకు పెరిగిపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అధిక వడ్డీ వ్యాపారస్థులపై నిఘా పెట్టాలని పలువురు కోరుతున్నారు.

### కడియం శ్రీహరికి సిగ్గు శరం ఉంటే

# రాజీనామా చేయాలి

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

**హన్మకొండ టౌన్ ప్రభాతవార్త :** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య ని సోమవారం రోజున హనుమకొండ లోని వారి ఇంటి వద్ద అక్రమ అరెస్ట్ హౌస్ అరెస్ట్ నేపథ్యంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తాటికొండ రాజయ్య ఇంటి కి వెళ్లి కలిశారు. బీఆర్ఎస్ పార్టీ, కారు గుర్తు పై గెలిచిన కడియం శ్రీహరి పార్టీ మారడం ఏ విలువలకు నిదర్శనమని ప్రశ్నించారు. సిగ్గు, శరం ఉంటే కడియం శ్రీహరి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు.కేవలం కడియం శ్రీహరి రాజకీయ పబ్బం గడుపుకునే అందుకే పార్టీ మారాడని, నీతి వాక్యాలు వల్లించే కడియం శ్రీహరి అవినీతి చక్రవర్తి అని ఆరోపించారు. బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం అవకాశమిచ్చి ఆదరించిన కెసిఆర్ కి, బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారన్న విషయంపై ఆయన మాట్లాడుతున్న తీరు ఊసరవెల్లిని మించుతోందని అన్నారు. రాజన్న పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే హౌస్ అరెస్ట్ చేశారని అన్నారు. ఘన్పూర్ ప్రజలకు అన్నివేళలా రాజన్న బిఆర్ఎస్ పార్టీ అండగా ఉందని, అభివృద్ధికి వేల కోట్ల నిధులు కేటాయించింది అని తెలిపారు. ఉప ఎన్నికలు వస్తే స్టేషన్ ఘన్పూర్ గడ్డపై గులాబీ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని అన్నారు.కడియం శ్రీహరి బూటకపు ఎన్కౌంటర్లు చేసిన నరరూప రాక్షసుడు అని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, ప్రజలు కేసీఆర్, బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనంది, కానీ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని, నియంత, నియంతృత్వ పాలన, నిరంకుశ పాలనను నడిపిస్తుందని విమర్శించారు.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు.





# మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడి

### పోలీసుల అరెస్టు, తోపులాట

### మంత్రి ఇంటి ఎదుట మూడు గంటల పాటు మహా ధర్నా

### ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని ఎఫ్ఆర్ఎస్ ను రద్దు చేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్లు 18 వేల రూపాయల వేతనం అంగన్వాడీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు రాష్ట్ర కమిటీ మంత్రుల ఇంటిముందు ధర్నాలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా వందలాదిమంది అంగన్వాడీలు రామ్ నగర్ లోని సుందరయ్య భవన్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా మంత్రి సురేఖ బయలుదేరారు దీనిని పోలీసులు అడుగడుగునా అడ్డుకుంటూ అరెస్టులు చేస్తూ వ్యాన్లో ఎక్కించి సుబేదారి, హనుమకొండ, కాకతీయ యూనివర్సిటీ, పోలీస్ స్టేషన్ లకు తరలించారు. అయినా కూడా వందలాదిమంది అంగన్వాడి ఉద్యోగులు రెండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీకేడ్లను తోచుకుంటూ మంత్రి కొండ సురేఖ ఇంటి ముందు చేరుకున్నారు. పోలీసులకి సిఐటియు నాయకులకి అంగన్వాడీలకు మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదము తోపులాట జరిగింది. మంత్రి ఇంటి ముందు బైఠాయించిన అంగన్వాడీలు అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని వ్యర్థ ఎత్తిన ఆందోళన చేయడంతో సుబేదారి సీఐ రంజిత్ కుమార్ అరెస్టు చేసిన వారిని విడుదల చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి, ప్రీ ప్రైమరీ స్కూలను రద్దు చేయాలి, ఐసిడిఎస్ ద్వారానే పిఎం శ్రీవిద్యను నిర్వహించాలి, పోలీసుల దౌర్జన్యం నశించాలి, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు..ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందని ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసిడిఎస్ను మొత్తం నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు అందులో భాగంగానే ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య పేరుతో ఐదు సంవత్సరాలలోపు పిల్లలను విద్యాశాఖను అప్పగిస్తూ నిర్ణయం చేసిందని ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రీ ప్రైమరీ పిఎం శ్రీవిద్యం అంగన్వాడి కేంద్రాల్లోని నిర్వహించాలని విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని అదనపు వేతనం చెల్లించాలని రమేష్ డిమాండ్ చేశారు అంగన్వాడి సేవలకు తప్పనిసరి చేసిన ఫేస్ క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ విధానం వల్ల అంగన్వాడీ టీచర్స్ అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్స్ పనిచేయడం లేదని అనేక ఆంక్షలు వల్ల ఫేస్ క్యాప్చర్ రావట్లేదని ఎఫ్అర్ఎస్ కు పోషకాహారానికి లింకు పెట్టడం వల్ల చాలామంది పేదలు నష్టపోతున్నారని తక్షణమే ఈ విధానం రద్దుచేసి ఫై జి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఫోన్స్ ఇవ్వాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు.సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి అంగన్వాడి ఉద్యోగుల పోరాటానికి మద్దతు తెలిపి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంవత్సరం సృష్టించి అంగన్వాడీల్లో భయాందోళనలు సృష్టిస్తుందని ఆయన మండిపడ్డారు అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని 13 నెలల క్రిందట రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వకపోవడం సరైనది కాదని తక్షణమే రిటైర్డ్ అయిన అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు బెనిఫిట్స్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు అంగన్వాడీలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల వేతనం సౌకర్యం అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, సుంచు విజేందర్ ఉపాధ్యక్షులు బోట్ల చక్రపాణి, అంగన్వాడి యూనియన్ నాయకులు వీరగోని నిర్మల, శోభారాణి, రాజేశ్వరి, రమాదేవి,కే జమున, హైమావతి, రజిత, అనిత, ఉమాదేవి, ఎండి మైముదా, అంజుమ్, శారద లతో పాటు వందలాదిమంది అంగన్వాడీలు పాల్గొన్నారు...



# కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన కడియం..

## - బేషరతుగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

## - జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

***రఘునాథపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :***

ఒక్కసారి చివరిసారిగా ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం ఇవ్వండి అంటూ కెసిఆర్‌ను నమ్మబలికి బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి కేసిఆర్‌కు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి బెషరతుగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా



రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కుర్చపల్లి గ్రామంనుండి రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేపట్టిన పాదయాత్రకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ సంఘీభావం తెలిపారు. అనంతరం కుర్చపల్లి గ్రామం నుండి రాజయ్య చేపట్టిన పాదయాత్రకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ జెండాఊపి పాదయాత్రను ప్రారంభించారు. రాజయ్య చేపట్టిన పాదయాత్ర కుర్చపల్లి నుండి గోవర్ధనగిరి మీదుగా కోమల్ల గ్రామం వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తూ పోలీసులను అడ్డుపెట్టుకొని రైతులకొరకు రాజయ్య చేపట్టిన పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తున్నాడని ఆరోపించారు. స్టేషన్గన్పూర్ అభివృద్ధి ధ్యేయం అంటున్న కడియం శ్రీహరి 2001 నుండి 2023వరకు ఎక్కడికెళ్లావ్ అంటూ ఆయనను ప్రశ్నించారు. కెసిఆర్ నీపై ఉన్న నమ్మకంతో ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉపముఖ్యమంత్రి పదవి, నీబిడ్డకు ఎంపీగా పార్టీ టికెట్ ఇచ్చి పంపిస్తే, బిఆర్ఎస్ పార్టీలో ఉన్నత పదవులు అనుభవించిన నీకు స్టేషన్గన్పూర్ అభివృద్ధి పనులు చేయాలన్న సోయినీ మరిచి, అప్పుడు ఘనపూర్ అభివృద్ధిని అడ్డుకున్నది నువ్వు కాదా అని ప్రశ్నలవర్షం కురిపించారు. బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా కారు గుర్తుపై గెలిచిన నువ్వు, బిఆర్ఎస్ పార్టీ తరఫున రాజయ్య చేపట్టిన పాదయాత్రను అడ్డుకుంటావా ఖబర్దార్ కడియం శ్రీహరి అంటూ ఆయన హెచ్చరించారు. కడియం నీకు దమ్ము, ధైర్యం ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం రా అంటూ సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దే సిద్ధిలింగం, పార్టీ మండలఇంచార్జ్ వై.కుమార్‌గౌడ్, బిఆర్ఎస్‌పార్టీ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, సర్పంచుల ఫోరం మాజీమండల అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, నియోజకవర్గ మహిళ నాయకురాలు మడ్లపల్లి సునీత, మండల మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీపతిపల్లిలో రాజయ్య దిష్టిబొమ్మ దగ్ధం

***చిల్పూర్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :***

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మరొకసారి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే తాటికొండ రాజయ్యను శ్రీపతిపల్లి గ్రామ పొలిమేరకు కూడా రానివ్వమని, తరిమికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రంగు రమేష్ గౌడ్, గ్రామశాక అధ్యక్షుడు పొలబోయిన నరేష్, చిల్పూర్ గుట్ట డైరెక్టర్ మోతే మహేశ్, బైరి సత్యనారాయణ, గుర్రపు రాజు, నీల కరుణాకర్, దున్నపోతుల వెంకటయ్య, తుపాకుల సాంబరాజు, పల్లపు యాదగిరి, మోతె ఉపేందర్, రంగు సతీష్, నాగపూరి చంద్రయ్య, తుపాకుల శంకర్, గడ్డమీది రాజయ్య, పిట్టల రాజయ్య, రొడ్డ యాదగిరి, భాషబోయిన నర్సయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ పిట్టల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రీయ పోషణ్ మాహ్ విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

***ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :***

ప్రతి అంగన్వాడీ కేంద్రంలో సెప్టెంబర్ మాసం మొత్తం చేపట్టే రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని



సమావేశ మందిరంలో మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సీడీపీఓలకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యకమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17వ తేది నుంచి అక్టోబర్ 16వరకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సెక్టార్‌స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాన్ని వైద్య, విద్యా, ఆర్బీఎస్కేలు, పంచాయతీ కార్యదర్శులు, ఏంపిడిఓ లు, ఎం.పి.ఓ.లు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి, మండలంలో, గ్రామాలలో ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్రీయ పోషణ్ మాహ్ 2025 పోస్టర్‌ను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, మెడికల్ ఆఫీసర్ మల్లికార్జున్, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, పోషణ్ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ పల్లకిసేవలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

***బచ్చన్నపేట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :***

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్యఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో రామచంద్రపురం, బచ్చన్నపేటలో 21, 23న నిర్వహించబడిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పల్లకి ఉత్సవఊరేగింపు కార్యక్రమానికి శ్రీ రామకృష్ణ స్కూల్, వాణి స్కూల్,



తుమ్మబలా హైస్కూల్, రామచంద్రపురం స్కూల్, విద్యార్థులు 300మంది పాల్గొన్నారు. శ్రీకృష్ణ, రాధా వేషధారణ, భారత నాట్యం, భక్తిపాటలకు డ్యాన్స్‌లు చేశారు. ఈసందర్భంగా ఆయా విద్యార్థులకు సోమవారం వారి స్కూల్‌లకు వెళ్లి ప్రశంసా పత్రాలను, ఎగ్జామ్ ఫ్యాడ్స్, ప్రత్యేక జ్ఞాపికలను అందిస్తూ ఉపాధ్యాయులకు పిల్లలకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు పిల్లలకు గ్రామస్తులకు జనగామ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. కార్యక్రమంలో జనగామ కమిటీ అధ్యక్షులు శ్రీనాథ్ శ్రేష్ఠి, భువనగిరి, కమిటీల అధ్యక్షులు దేవేందర్, లింగస్వామి, సూరజ్, మదర్, మణెమ్మ, అమృత శ్రీ పండు లావణ్య, మల్లేష్, సిద్దేశ్వర్, భూపాల్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, జోగిరెడ్డి, ఉపాధ్యాయులు, స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన తహసిల్దార్

***రఘునాథపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :***

హైదరాబాదులో ఈ నెల అక్టోబర్ 19 నుంచి 21 వరకు నిర్వహించే ఫోటో ఎక్స్పోవాల్ పోస్టర్ను సోమవారం రఘునాథపల్లి తహసిల్దార్ ఫణి కిషోర్ ఆవిష్కరిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ కొన్ని సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి సాంబ, మండల అధ్యక్షులు ఇట్టబోయిన వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు చెవ్వఉపేందర్, ప్రధాన కార్యదర్శి మడికంటి రమేష్, కోశాధికారి గంద్ర ప్రదీప్, ఆర్గనైజర్ ముసిపట్ల కిషోర్‌కుమార్, పిట్టల మహేష్, బిర్రు సతీష్ తదితరులు పాల్గొన్నారు.






# చికిత్స పొందుతూ మహిళా మృతి

***నర్సింహులపేట సెప్టెంబర్15 ప్రభాతవార్త***

చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది పోలీసుల కథన ప్రకారం నరసింహులపేట మండలం పిచ్చిరామ్ తండకు చెందిన సంగీత 30 తమ భర్త మరియు కుటుంబ సభ్యుల కలహాలు భరించలేక అవమానంతో ఈనెల 8వ తేదీన ఎలకల మందు తీసుకోవడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ హాస్పిటల్కు తరలించారు చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందడంతో సంగీత తండ్రి గణపతి ఫిర్యాదు సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దొరప్తు ప్రారంభించినట్లు మృతురాలికి ఇద్దరు పిల్లలు కలరు ఎస్సై సురేష్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి మృతి..

***తొర్రూరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త***



మండలంలోని జయపురం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కొర్ర వెంకట్రాం (55) మూడు సంవత్సరాల క్రితం జయపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధుల్లో చేరాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం విధులకు హాజరై సాయంత్రం తిరుగు ప్రయాణంలో బైక్ పై నెక్కొండకు వెళుతున్న క్రమంలో రెడ్లవాడ గ్రామ సమీపన రాంకీ తండా వద్ద ఎదురుగా వస్తున్న బైక్ ఢీ కొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు. గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి వెంకట్రాం మృతితో జయపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# అప్పుల బాధతో ఆటోడ్రైవర్ మృతి

***బచ్చన్నపేట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :***

అప్పుల బాధతో ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని విఎస్ఆర్ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. విఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన చింతల అర్జున్ (41)ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. ఆటో సరిగా నడవక అప్పులు ఎక్కువ అవడంతో మనస్థాపానికి గురై వారి వ్యవసాయ వద్ద చింతచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారులు ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## మొక్కల పెంపకంతో మార్కెట్ ఆదాయం పెంచే ప్రయత్నం

**-పర్యావరణ పరిరక్షణకు పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు..**

**-కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ తిరుమల-సమ్మయ్య**

కాటారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



విస్తృతంగా మొక్కలు నాటితేనే విస్తార వర్షాలతో పాటు పర్యావరణం పరిరక్షించబడుతుందని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య అన్నారు. సోమవారం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పండ్లు, పూల మొక్కల పెంపకంలో భాగంగా శ్రీగంధం మొక్కను నాటి ప్రారంభించారు. శ్రీగంధం, కర్జూర, సీతాఫలం, జామ, టేకు మొక్కలను పెంచి మార్కెట్ ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుల ఉపయోగార్థము నీడనిచ్చే మొక్కలు నాటడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు రామకృష్ణ, శ్రీనివాస రెడ్డి, మార్కెట్ కార్యదర్శి లా షరీఫ్, కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, ఉపాధి టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు మనోజ్, రాజమణి, ఉపాధి కూలీలు, కుమార్, భూపెల్లి రాజు, ఏఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**-వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

మహాముత్తారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం వృద్దులు, వితంతువులు, వికలాంగులతో తహశీల్దార్ కార్యాలయం ముట్టడించి అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తహశీల్దార్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో మహాముతారం మండల కమిటీ, సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారపాక లచ్చయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పంగ రాజయ్య మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి పంగ చందు మాదిగ, ఎంఎస్పీ మండలాధ్యక్షులు పుల్యాల రాజయ్య మాదిగ, మండల ప్రధానకార్యదర్శి మంద శ్రీను మాదిగ, పంగ రమేష్ మాదిగ, పంగ దేవేందర్ మాధిగ, పంగ శ్రీను మాదిగ, మండల ఉపాద్యక్షుడు పుల్యాల తిరుపతి మాదిగ, గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి రాజయ్య మాదిగ, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు పాల్గొన్నారు.



# జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

**-మహాముత్తారంలో దొంగల ముఠా అరెస్ట్..**

**-నిందితులంతా దేవరాంపల్లికి చెందిన వారే..!**

**-ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వెల్లడి**

**-వివరాలు వెల్లడించిన కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

**-నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

మహముత్తారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో దొంగల ముఠాను అడవిముత్తారం పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో సోమవారం కాటారం డిఎస్పి ఏ.సూర్యనారాయణ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. అడవిముత్తారం మండలంలో వరుసగా చిన్నచిన్న దొంగతనాలు జరుగుతున్నవన్న ఉద్దేశంతో అడవిముత్తారం ఎస్సై పి.మహేందర్ కుమార్, సిబ్బంది రాత్రిపూట గస్తీ నిర్వహిస్తుండగా సోమవారం ఉదయం 3గంటల సమయంలో ఒక ఆటోలో నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తూ ఉంటే వారిని యమనపల్లి వైన్స్ వద్ద పట్టుకొని విచారించినట్లు వెల్లడించారు. కాటారం మండలం దేవరాం పల్లి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు చిగురు సంతోష్, బుర్రకుంట ప్రకాష్, జైనేని రమేష్ అలియాస్ నరేష్, షేక్ కుదరత్ ఆటో డ్రైవర్ అని తెలిపారు. వారిని లోతుగా విచారించగా ఇట్టి నలుగురు వ్యక్తులు గత సంవత్సరం కాలంగా ఒక ముఠాగా ఏర్పడి వారి గ్రామానికి చుట్టుపక్కల ఉన్న మండలాలలో మారుమూల గ్రామాలకు కుదరత్‌కు చెందిన ఆటోలో పగటిపూట రెక్కి నిర్వహించి, రాత్రిపూట వెళ్లి దొంగతనాలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని తెలిపారు. ఇలా దొంగతనాలు చేయడం వలన వచ్చిన డబ్బుతో జల్సాలు చేయడం అలవాటుగా చేసుకున్నారన్నారు. దానిలో భాగంగా కాటారం మండలంలో మూడు ట్రాన్స్‌ఫార్మర్లను, కొయ్యూరు మండలంలో రెండు ట్రాన్స్‌ఫార్మర్లను, పలిమెలలో ఒక ట్రాన్స్‌ఫార్మర్‌ను, అడవిముత్తారంలో ఒక ట్రాన్స్‌ర్మర్ మొత్తం 7 ట్రాన్స్‌ర్మర్లను పగలగొట్టి దాని నుండి కాపర్ వైర్‌ను దొంగలించారన్నారు. అడముత్తారం మండలంలో రోడ్డుపైన ఉన్న ఎడ్ల బండికి చెందిన ఇనుప గీరలను, ట్రాక్టర్ బ్యాటరీని, పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో ఆరేంద వద్ద ఒక పవర్ టిల్లర్‌ని దొంగిలించడం జరిగినదన్నారు. నిందితులను సోమవారం అరెస్టు చేసి, వారి నుండి కొంత కాపర్ వైరును, పవర్ టిల్లర్‌ను, ట్రాక్టర్‌కు చెందిన బ్యాటరీని, ఎడ్ల బండికి చెందిన రెండు ఇనుప గీరలను స్వాధీన పరుచుకొన్నట్లు తెలిపారు. నిందితులను జ్యూడిషల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన అడవిముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్, సిబ్బందిని కాటారం డిఎస్పి ఏ.సూర్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, అడవి ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పశు వైద్యాధికారి డాక్టర్ జి.రమేష్**

**-గుమ్మళ్లపల్లిలో పశువులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు**

కాటారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ జి.రమేష్ అన్నారు. సోమవారం కాటారం మండలంలోని గుమ్మళ్లపల్లి గ్రామంలో ఆవుజాతి పశువులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు సూచించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ జి.రమేష్, సహాయకులు తుంగల రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరినే నమ్ముకొని జీవిస్తున్నాం..!

**-అర్థాంతరంగా పూజలకు రావద్దని చేసినట్లు వెల్లడి..**

**-మనస్థాపంతోనే ఆత్మహత్యయత్నానికి పాల్పడిన పురోహితుడు..!**

**-పెట్రోల్ బాటిల్‌తో వాటర్ ట్యాంక్ పైకెక్కిన వైనం**

**-శ్రాద్ధకర్మ పూజలకు నిరాకరణతోనే ఘటన**

**-పొట్టకొట్టె ప్రయత్నం చేయడంతో ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు వెల్లడి..**

**-ఎస్సై, బ్రాహ్మణ పెద్దల హామీతో దిగివచ్చిన బాధితుడు..**



కాళేశ్వరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన ముమ్మడి రాకేష్ విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన అతను మూడు సంవత్సరాలుగా కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద బ్రాహ్మణులతో కలిసి శ్రాద్ధకర్మ పూజలు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో కాళేశ్వరం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు త్రివేణి సంగమం వద్ద శ్రాద్ధ కర్మ పూజలు నిర్వహిస్తున్న బ్రాహ్మణుల దగ్గరికి వెళ్లి మేము వైష్ణవ కులానికి చెందిన వాళ్ళం. మీరు నిర్వహిస్తున్నటువంటి శ్రాద్ధ కర్మ కార్యక్రమాలలో మాకు వాటా కావాలని బ్రాహ్మణులను డిమాండ్ చేశారు. వారు ఒప్పుకోకపోవడంతో ఇతర కులాలకు చెందిన వారికి ఎలా వాటా ఇస్తున్నారని వారితో గొడవపడ్డారు. మూడు సంవత్సరాలుగా శ్రాద్ధకర్మ కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి ముమ్మడి రాకేష్‌ని సోమవారం తొలగించారు. తీవ్ర మనస్థాపం చెందిన రాకేష్ కాళేశ్వరంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైకి పెట్రోల్ బాటిల్‌తో ఎక్కి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధితునితో మాట్లాడి కిందికి దింపే ప్రయత్నం చేశారు. సదరు బాధితుడు ససేమీరా ఒప్పుకోకపోవడంతో డిమాండ్స్ ఏంటని బాధితున్ని అడగగా గోదావరిని నమ్ముకొని మూడు సంవత్సరాల పాటు శ్రాద్ధకర్మ పూజలు నిర్వహించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని ఉన్నఫలంగా బ్రాహ్మణులు అర్థాంతరంగా నన్ను తొలగించి మా కుటుంబం పొట్ట కొట్టారని వాపోయాడు. తక్షణమే బ్రాహ్మణ సంఘ నాయకులు శ్రాద్ధ కర్మ పూజలు నిర్వహించుకునేలా అనుమతులు ఇవ్వాలని రాకేష్ డిమాండ్ చేయగా బ్రాహ్మణ సంఘ నాయకులు మాడుగుల పవన్ శర్మ, జగ్గయ్య శర్మ, ఆరుట్ల పవన్‌లు సంఘటన స్థలానికి చేరుకొని ఎస్సైతో కలిసి శ్రాద్ధకర్మ పూజలు నిర్వహించుకునేలా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. అట్టి హామీతో బాధితుడు వాటర్ ట్యాంక్‌పై నుండి కిందికి దిగివచ్చాడు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

ఈనెల 17న తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ మండల ప్రజలను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర జిల్లా శాఖ సూచన మేరకు సేవాపక్షం అభయ మండల కన్వీనర్ ఈర్ల నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వినయ్ గౌడ్ మాట్లాడుతూ.. సేవాపక్షం మండల కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 17 నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకల తో పాటు అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు జాతీయ పార్టీ నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా 15 రోజులు మహనీయుల జన్మదినాలను పురస్కరించుకొని రక్తదాన శిబిరాలను ఏర్పాటు



చేయడం. మొక్కలు నాటడం. స్వచ్ఛభారత్ లాంటి సేవా కార్యక్రమాలు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి ఐక్యత చాటుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను జరిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ము లేదని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం పంపిన యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలించి రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన దుయ్యబట్టారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని ఆయన సూచించారు. కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను సుమారు 3000 కోట్ల రూపాయలు వృధాగా పోతున్నాయని దానిని రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యం చేయడం మంచిది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి వల్లే పర్వతాలు మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్ మండల కార్యదర్శి మర్రి నాగరాజు సేవాపక్షం అభయాన్ మండల కో కన్వీనర్ మురికి మనోహర్రావు తిప్పారపు శివ సీనియర్ నాయకులు నాగిరెడ్డి రాజిరెడ్డి మండల నాయకులు ములుక రాజేష్ గుగులోతు రాందాస్ నాగపురి సాగర్ ఓదెల అశోక్ దేవేందర్ అనిల్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

దుగ్గొండి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మర్రిపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. మృతుడి భార్య శ్రీలత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ రావుల రణదీర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన కశీవోజుల బ్రహ్మం(48) గత ఐదేళ్లుగా తనకున్న వ్యవసాయ భూమిలో మిర్చి పంట వేయక దిగుబడి రాకపోవడంతో మానసికంగా కలత చెందాడు. ప్రతి యేడు పంటలకు పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో ఆర్థికంగా దిగాలు తీశాడు. ఈ ఏడాది కూడా పంటలకు పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అని మానసికంగా కలత చెంది తనకున్న వ్యవసాయ బావిలో శవమై తేలాడు. తన భార్య ఇచ్చిన ఫిర్యాదులో ఆర్థికంగా నష్టపోయి ఇబ్బందులకు గురై మదన పడుతుండే వాడని తెలిపారు. స్థానిక ఎస్ఐ శవపంచనామా జరిపి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. ఇంటి పెద్ద దిక్కు పోవడంతో లబో దిబో మంటూ కన్నీరు. మున్నీరుగా విలపించారు.

## అర్హులైన వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పెంచాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచాలని ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేసి తహసీల్దార్ రాజేశ్వర్కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంహెచ్పి జాతీయ నాయకులు, వరంగల్ జిల్లా ఇంచార్జి వంగూరి ఆనందరావు ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు కొలగాని రవి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలకు ఆసరా పెన్షను పెంచుతామని చెప్పిన పాలకులు ఇంత వరకు పెంచలేదన్నారు. అర్హులైన వారికి కొత్త పించన్లు మంజూరి చేయాలన్నారు. అనంతరం గ్రామ పురవీదుల గుండా ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో బొటికె యుగేందర్మాదిగ, పర్లపల్లి సదానందం, గందం చిన్న కట్టయ్య, నల్లబెల్లి పద్మ, సారమ్మ, ఆవుల జ్ఞానేశ్వరి, పద్మ, పాండవుల లక్ష్మయ్య, జక్కుల కట్టమ్మ, మరియమ్మ, నల్లబెల్లి బిక్షపతి, ఎల్లమ్మ, మల్లికాంబ, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు పౌష్టికారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు పారితోషికం అందుతుందన్నారు. ప్రభుత్వం ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దగ్గరలో ఉన్న ప్రభుత్వం ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, సూపర్వైజర్ సంధ్య, ఏఎన్ఎం కవిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బీజేపీ పాత్ర ఉందా.

**-సిపిఎం మండల కార్యదర్శి**

**కామ్రేడ్ కొరబోయిన కుమార స్వామి**

నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బిజెపి ఆ పోరాటానికి మతం రంగు పులిమి హిందూ ముస్లిం కొట్లటగా చిత్రీకరిస్తూ చరిత్రను వాక్రీకరిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదనిసిపిఎం నర్సంపేట మండల కార్యదర్శి కామ్రేడ్ కొరబోయిన కుమారస్వామి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా సోమవారం నర్సంపేట మండలం ఇటికాలపెల్లి గ్రామంలో సిపిఎం గ్రామ కార్యదర్శి అన్వర్ అధ్యక్షతన ప్రధాన రహదారి పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతు తెలంగాణను పాలించింది ముస్లీం రాజు ఐనప్పటికీ గ్రామాల్లో ప్రజలపై దాడులు దౌర్జన్యాలు చేసింది హిందువు లైన దొరలు,భూస్వాములు దేశ్ముక్లేనని, వీరి దాడులకు వ్యతిరేఖంగా భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో పేద ప్రజలు పోరాడారని అన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో 10వేల గ్రామాల్లో 10లక్షల ఎకరాల భూమి పేద ప్రజల అదీనం లోకి వచ్చిందని ఈ పోరాటంలో 4వేల మంది ఎర్రజెండా ముద్దుబిడ్డలు తమ ప్రాణాలను అర్పించారని అన్నారు.ప్రజలను పీడించిన దొరలు భూస్వాములు, జమీందార్లు అంతా బీజేపీ మాతృ సంస్థలైన ఆర్ఎస్ఎస్, హిందూమహాసభ కు చెందిన వారేనని, తెలంగాన సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులిమే బిజెపి కుటిలయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో పెండ్యాల సారయ్య, భశిక మొగిలి, వనాచారి, గొనే మల్లారెడ్డి బొలకొమురు, దేశిని నగేష్, చేరాలు, కత్తి స్వామీ, విజయ్ బూబు, జన్ను బాబు, గోనె సాంబయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు సన్మానం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులను సోమవారం సన్మానించారు. ఈ మేరకు తెలంగాణ మాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు వర్దెల్లి సతీష్కుమార్ను శాలువా కప్పి సన్మానించారు. అలాగే ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న రాగి శశిధర్ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందీ దేశ సమగ్రతకు సమైక్యతకు దోహదపడుతుందని

నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



మన జాతీయ భాష అయిన హిందీ దేశ సమగ్రతకు సమైక్యతకు దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జెడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందీ సాహిత్యం గేయ రచన సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే రీతిలో ఉంటుందని ఆయన వివరించారు హిందీ నేర్చుకుంటే భారతదేశం అంతా తిరిగి రావచ్చని దేశంలోని ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచడంలో హిందీ భాష ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని అన్నారు కావున విద్యార్థిని విద్యార్థులంతా చిన్ననాటి నుండే హిందీ భాష పట్ల అభిరుచిని పెంపొందించుకొని చదవడంలోనూ రాయడంలోనూ మంచి నైపుణ్యాన్ని సాధించాలని ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన హిందీ పాటల నృత్యాలు అందరిని అలరించాయి చిన్నారులు హిందీ భాషలో హిందీ యొక్క విశిష్టతను గురించి అనర్గళంగా మాట్లాడి అందరి మన్ననలను అందుకున్నారు వివిధ చార్ట్ ను తయారు చేసి ప్రదర్శించారు పాటలు హిందీ నినాదాలు స్కిట్స్ చక్కగా ప్రదర్శించిన విద్యార్థి విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ప్రశంసించారు కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా రూపొందించిన హిందీ ఉపాధ్యాయులు బి రవి కుమార్ ను ప్రధానోపాధ్యాయులు అభినందించారు .తదనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి అర్పిత, ఎంఏ సాదత్, ఏ చంద్రకళ, ఎండి రాయబోస్, వి రవికుమార్, బి రవీందర్, బి రమేష్, ఎం రాజేష్, సిహెచ్ సంతోష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దాతలు విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణి చేశారు. అమెరికాలో ఉంటున్న పోతిరెడ్డి అవినాష్రెడ్డి కుమారుడు నియం పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల విద్యార్థులకు టీషర్ట్ అందించి వారిని ప్రోత్రహించారు. విద్యార్థుల సంక్షేమం కోసం టీషర్ట్స్ అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్రెడ్డి, ఉపాధ్యాయులు ఇల్ల సురయ్య, పూదోట అనిల్కుమార్, మర్రి రాజు, అనిల్కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం అందజేత.

**పూజారుల అంగీకారం మేరకే గద్దెల ప్రాంతంలో మార్పిడి.**
**డీ పీ ఆర్ పూర్తి కాగానే ముఖ్యమంత్రి ముందు నిర్ణయం.**
**దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయవద్దు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూములుఅప్పగించిన 41 మంది కి ఇంచర్లలోని ఏకో పార్క్ వద్ద ప్రభుత్వ భూమి కేటాయిస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టాలను అందచేశారు. రైతులకు నష్టపరిహారం అందజే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం మండలంలోని ఇంచర్ల గ్రామ శివారులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేశారు. విలేకరుల సమావేశం లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహా మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పలు గ్రామాల గుండా రోడ్డు విస్తరణ పనులు చేయడమే కాకుండా డైవర్షన్ రోడ్లను ఏర్పాటు చేయ బోతున్నామని, దీనికి సంబంధించిన నివేది కలను సంబంధిత అధికారులు తయారు చేస్తున్నారని తెలిపారు. జాతర సందర్భంగా రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసు కుంటున్నా మని, గత జాతర సందర్భంగా రైతులకు నష్టపరిహారం అందించడం జరిగిందని అన్నారు. గత కొద్ది రోజులుగా గిరిజన పూజారులు, దేవాదాయశాఖ అధికారులత, ఆర్కేటిలాజి అధికారుల తో పలు దఫాలుగా సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంలో పలు రకాల నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. పూర్తిస్థాయిలో డిపిఆర్ తయారు అయిన అనంతరమే పనులను వేగవంతం చేసి జాతరకు పక్షం రోజుల ముందే పనుల్లో ముగిస్తామని తెలిపారు. గిరిజన పూజారులు, భక్తుల విశ్వాసం దెబ్బ తినకుండా ఆలోచనలు చేస్తున్నామని, వెయ్యి సంవత్సరాలు నిలిచిపోయేలా మంచి నిర్మాణ పనులను పూర్తి చేస్తామని, పనులు ప్రారంభం ప్రారంభించక ముందే పలువులు పలు రకాల ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ములుగు జిల్లా ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ప్రాంతంగా తెరకెక్కిందని, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ, దట్టమైన అడవి ప్రాంతం తో పాటు పలు రకాల పర్యాటక ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. గద్దెల ప్రాంతంలో చిన్న గద్దెలను మాత్రమే కొంత మార్పిడి చేసే అవకాశం ఉందని, గద్దెలపై రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. దేవుని దగ్గర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని , ప్రపంచ వ్యాప్తంగా అమ్మవార్ల ప్రాముఖ్యత సంతరించుకున్నదని అన్నారు. ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకునే పనులను ప్రారంభించడం జరుగుతుందని, మేడారం ప్రాంతంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ను కోరారు. ములుగు జిల్లా అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కోసం భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని, ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అటవీ శాఖ వారు ఏకో పార్కును ఏర్పాటు చేయడంతో ఇక్కడి ప్రాంతం రానున్న రోజులలో అందనంత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఇంచర్ల గ్రామంలో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూములు అప్పగించిన 41 మంది రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు. మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



గోవిందరావుపేట మండలం మోట్లగూడెం, ఎస్.ఎస్.తాడ్వాయి మండలం వెంగలపూర్ గ్రామంలో పలు గ్రామాలకు చెందిన అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు నిర్మాణ పట్టాలను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష ్యంతో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టిందని, మొదటి విడత చేపట్టిన ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు నిర్ణీత సమయంలో ఇండ్లను నిర్మించుకోవాలని, నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల మహిళలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చిందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాని అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, దశలవారీగా ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవ్ రాజ్, ఎంపిడిఓ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర 2026 పై రౌండ్ టేబుల్ సమావేశం.

**ఆదివాసీ ప్రజా సంఘాల పాత్ర, సంస్కృతి పరిరక్షణ పై చర్చ.**
**సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త** సమ్మక్క సారలమ్మ జాతర పై ఆదివాసీ సంఘాల పాత్ర సంస్కృతి పరిరక్షణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన సురేందర్ ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 16 న సమన్వయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆదివాసీ సంఘాల అందరి ఆలోచనలతో ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతర పై మాస్టర్ ప్లాన్ ఉంటుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా వివిధ ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, అడ్వకేట్స్ సంఘం, విశ్రాంతి ఉద్యోగులు, డాక్టర్స్ సంఘం ప్రతి ఒక్కరు పాల్గొనాలని ప్రకటనలో కోరారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయ లపై సూచనలు ఇవ్వాలని కోరారు. సమావేశం 11 గంటలకు ప్రారంభం అవుతుందని సకాలంలో చేరుకోవాలని ప్రకటనలో కోరారు. ఉమ్మడి సమన్వయంతో కల్సి పని చేయుటకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సంగల నాయకుల అభిప్రాయలు తీసుకుంటాము అని అన్నారు సమ్మక్క సారలమ్మ జాతర మాస్టర్ ప్లాన్ పై చర్చ ఉంటుందని, ములుగు జిల్లాలో ఉన్న రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు వివిధ సంఘాలు ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ నాయకులు విద్యార్థి సంఘాలు, అడ్వకేట్ సంఘం, ఆదివాసీ వైద్యుల సంఘం, రిటైర్డ్ ఉద్యోగ మేధావులు, ఆదివాసీ డిఎంహెచ్ఓ లు స్వచంధ సంస్థలు అందరూ పాల్గొనాలని తెలిపారు. జాతర అభివృద్ధి, సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణ పై సలహాలు సూచనలు ఇవ్వాలని కోరడం జరుగుతుందని, ఈ సమావేశం సమ్మక్క భవన్ మేడారంలో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.

## ములుగు వార్త

# ప్రకంపనలు సృష్టిస్తున్న బ్లాస్టింగులు

**సింగరేణి బ్లాస్టింగ్ లతో కంపిస్తున్న నివాసాలు**
**ఇండ్ల గోడలకు నెర్రెలు పడుతున్న వైనం**
**బ్లాస్టింగ్ ప్రకంపనాలతో రామప్ప దేవాలయం కు నెర్రలు**
**బసవరాజ్ పల్లె ఓపెన్ కాస్ట్ పరిసరాల్లో గ్రామాల ప్రజల ఆందోళన**

**ములుగు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని పలు గ్రామాల్లో బస్వరాజు పల్లి సింగరేణి ఓపెన్ కాస్టు బ్లాస్టింగ్ ప్రకంపనలతో నివాసాలు నెర్రెలు పడుతున్నాయి. కూలినాలి చేసుకున్న పేద ప్రజలు కట్టుకున్న ఇల్లు ప్రకంపనలతో కూలిపోతాయని ఆవేదన చెందుతున్నారు. గణపురం మండలం బసవరాజు పల్లె గ్రామంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ పనులు గత మూడు ఏళ్లుగా జరుగుతున్నాయి. బ్లాస్టింగ్ అండర్ గ్రౌండ్ లో చేపడుతుండడం వల్ల వాటి ప్రకంపనలతో చుట్టు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలలోని ఇండ్లు ప్రకంపిస్తున్నాయి. పెద్దాపురం, కొండాపురం, సీతారాంపురం, లక్ష్మీదేవి పేట, అడవి రంగా పురం, పాలంపేట, రామంజపురం, రామప్ప దేవాలయం, బూరుగుపేట తదితర గ్రామాలలో ఈ బ్లాస్టింగులు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గతంలో ప్రతిరోజు సాయంకాలం నాలుగు గంటలకు మాత్రమే ఒక బ్లాస్టింగ్ చేసిన సింగరేణి యాజమాన్యం ప్రస్తుతం రోజులో కనీసం నాలుగు సార్లు అయినా బ్లాస్టింగ్లు చేపడుతున్నారు. దీనితో బ్లాస్టింగ్ ప్రకంపనలు విస్తృతమై నివాసాల భవనాలు పగిలిపోతున్నాయి. ఈ విషయంపై ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక పేద ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారు లు పట్టించుకోని బ్లాస్టింగ్ల విషయంలో తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. రామప్ప దేవాలయానికి పొంచి ఉన్న ప్రమాదం ప్రపంచ ప్రసిద్దిగాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి సింగరేణి బ్లాస్టింగ్లతో ప్రమాదం పొంచి ఉంది. గత సంవత్సరం రామప్ప దేవాలయం పైకప్పు నెర్రెలు పట్టి వర్షపు నీరు కురుస్తున్న సందర్భంలో విషయాన్ని ప్రొఫెసర్ పాండురంగారావు ధ్రువీకరించారు. వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్ విషయంలో సైతం రామప్ప దేవాలయానికి ప్రమాదం పొంచి ఉందని పనులను నిలిపివేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి.

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) సంపత్ రావు**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ సంపత్ రావు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 71 ధరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకి 26, ఇందిరమ్మ ఇండ్లు కోసం 6, పెన్షన్ కోసం 7, ఉపాధి కొరకు 6, ఇతర శాఖలకు 26 ధరఖాస్తులు వచ్చాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహాజాతరకు అంతాసిద్ధం

లేకుండా చర్యలు తీసు కుంటున్నట్లు తెలుపారు. ..సమీక్షలో అధికారుల వివరాలు వెల్లడి.,.!!!!!!!!!జాతరలో చేపట్టె పనులను అధికారులు తెలిపారు. ఈసారిశాశ్వతంగా

**మేడారాన్ని జాతరపనులతో సుందరంగా తీర్చిదిద్దుతాం,, పూజారులు, ఆదివాసీల సూచనలతో గద్దెల పనులు అడవిదారులను బాగుచేయా లె ఫారెస్టు అధికారులు శ్రద్ధ, కొద్దిరోజుల్లో పనులు ప్రారంబా నికి సిద్ధం చేస్తున్నాం, భక్తులకు అన్నివిధాలుగా సౌకర్యాల కల్పన శిశు,పంచాయితీరాజు శాఖల మంత్రీసీతక్క,**



**మేడారం ప్రభాతవార్త 5),** మహాజాతరను వైభవంగా నిర్వహించుటకు అంతాసిద్ధం సిద్ధం చేశాం, అని శిశు, పంచాయితీ శాఖల మంత్రి సీతక్క అన్నారు. మేడారంలోని ఐ టి డి ఏ క్యాంపుకార్యాలయంలో కలెక్టర్ దివాకర్ టి ఎస్ అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ శాఖల అధికారులకు గతవారమే కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడెక్కడ చేపట్టేపనులు ఉన్నాయె సమన్వయంతో నివేదికను రూపొందించి సమర్పించా లన్నారు. ఆ ప్రకారంగా అన్నిశాఖల అధికారులు సంసిద్ధంగా ఉన్నట్లు తాము భావిస్తున్నా మన్నారు. ఇప్పటికే పనులు ప్రారంబించ వలసి ఉందన్నారు. ఇప్పటికి నాలుగుదపాలుగా పనులపై సమీక్షలను చేపట్టాం ఒకదపా పూజారులు, అదికారెలతో గద్దెల ప్రాంగణంలో కలెక్టర్ చర్చించారు అందరి ఆశాయాలు, అభిప్రాయాలు ఒకదాటిపైకి రావడం ఎంతొసంతొషంగా ఉందన్నారు. మేడారాన్ని జాతరపనులతో ఎంత సుందరంగా తీర్చిదిద్దుటకు అన్ని హంగులను సిద్ధం చేసినట్లు తెలిపారు. అన్ని విధాలుగా రంగంసిద్ధమైందన్నారు. అడవి దారులను కూడ ఆదివారం పోలీసు అధికారులతో కలసిపరిశీలించినట్లు తెలిపారు. ఎక్కువమంది అడవిదారుల ద్వారమేడారానికి వస్తుంటారు. ఫారెస్టు అధికారులు శ్రద్దపెట్టి అవాంతరాలు చెప్పకుండా చూడాలన్నారు. పూజారులు, ఆదివాసీల అభిప్రాయాలకు అనుగుణంగా గద్దెల పనులు చేపట్టెందుకు ఏకాభిప్రాయం తెలిపా రన్నారు. కొద్దిరోజులలో జాతర పనులు ప్రారంభించ టకు ముహూర్తం సిద్ధం అయిందన్నారు. ఇదిలా ఉండగా భక్తులకు సకలసౌకర్యాలను కల్పిస్తున్నట్లు సీతక్క తెలిపారు ..భక్తలకు పటిష్ఠభద్రత,,,!!!!!!!!!!!!మేడారం మహాజాతరకు వచ్చేభక్తులకు పటిష్ఠభద్రత ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా ఎస్పి శబరీష్ తెలిపారు. సోమవారం మేడారంసమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే మహ జాతరకు భక్తులు పెరిగే అవకాశం ఉందన్నారు. భక్తులకు భద్రతా ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేస్తున్నట్లు తెలుపారు పోలీసు బలగాలను ఈసారి పెంచుతున్న తెలిపారు.అభద్రతా భావం చేస్తున్నందున పటిష్టంగా ఉండాలని మంత్రి ఆదేశించినట్లు తెలిపారు. రోడ్లు, కరెంట్ పనులు, గద్దెల వెడల్పు, మరుగుదొడ్లు తాగునీటిపనులు ఉంటాయి. జాతర అనంతరం తీసివేయకుండా ఉంటాయి. గతంలో మాదిరిగా కాకుండా మాస్టర్ ప్లాన్ లొ భాగంగా ఈ పనులు ఉండబోతున్నా యన్నారు. ఈకార్యక్రమంలో ములుగు డి ఎస్పి రవీందర్, పూజారులసంఘం అధ్యక్షులు జెగ్గారావు, పూజారులు, కాకవెంకన్న, మునెందర్, కొక్కెర రమేష్, కృష్ణయ్య. సిద్దబోయిన స్వామి, పస్రా సి ఐ దయాకర్ తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అదనపు ఎస్సై మధుకర్, ఎ ఎస్సై నారాయణ, ఈ వొ మేకల వీరస్వామి, తహశీల్దార్ సురేష్ బాబు, కాంగ్రేసు నాయకులు మేడారం ట్రస్టుచైర్ మెన్ లచ్చుపటేల్, గ్రందాలయ చైర్మెన్ రవిందర్, మార్కెట్ కమిటిచైర్ పర్సన్ రేగకళ్యాణి తదితరులు.

# ఏటూరునాగారం వార్త

## జాతీయస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయిని.

**ప్రభాత వార్త వాజేడు**



జాతీయస్థాయి చెస్ పోటీలకు వాజేడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న తెల్లం రాజ్యలక్ష్మి ఎంపికయ్యారు. తెలంగాణ సివిల్ సర్వీస్ ఎంప్లాయిస్ రాష్ట్రస్థాయిలో హైదరాబాదులో జరిగిన జరిగిన చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో రాణించి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ములుగు జిల్లా మూల ఏజెన్సీ ప్రాంతం నుంచి ఆదివాసి ఉపాధ్యాయిని జాతీయ స్థాయికి ఎంపికవడం పట్ల మండల స్థాయి అధికారులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది ఆమెను అభినందించారు. జాతీయస్థాయిలో రాణించి కప్ సాధించాలని ఆకాంక్షి ంచారు.

## పసర లోభారీ వర్షానికి కూలిన ఇంటి గోడలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



పసర లో ఆదివారం రాత్రి 8 గంటల సమయంలోభారీ వర్షం కురవడం మూలంగాపసర మెద్దులగూడెం రోడ్లో గజ్జి సరోజన ఇల్లు ఇంటి గోడలు కూలి ఇబ్బందులు పడ్డారు. తక్షణమే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధితులకు ఆర్థిక సాయం అందజేయాలని, ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర మానహక్కుల ప్రధాన కార్యదర్శిగా కూరాకుల సమ్మయ్య.

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



పసర నాగారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కూరకుల సమ్మయ్య, జాతీయ ఉత్తమ సహాయ నటుడు:తను ఎన్నో షార్ట్ ఫిలిం లో నటించి తెలంగాణలోని పల్లెల జీవన విధానం, యాస భాషలలో ప్రజలకు చైతన్య పరుస్తున్నందున, జాతీయ నేషనల్ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొడక్షన్ సర్వీస్ ప్రెసిడెంట్, కొంపెల్లి సత్యనారాయణ గుప్తా, కూరాకుల సమ్మయ్య ని, హెచ్. ఆర్. పి.డి.ఎస్. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం ప్రధాన కారదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ, నా పై నాపై నమ్మకంతో నియమించిన సత్యనారాయణ గుప్తా కి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను,దేశంలో మానవ హక్కులకు బంగం వాటిల్లుతున్న దృశ్య,మానవ హక్కులైన, సివిల్ హక్కులు, ప్రాథమిక హక్కులు, వినియోగదారుల హక్కులు, మైనారిటీల హక్కులు, మహిళల హక్కులు, విద్యాహక్కు లు, కార్మికు లకు హక్కులకు సంబంధించిన మానవ హక్కుల ప్రజారక్షణ రక్షణ సేవకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, చట్టపరమై న సహాయం. రక్షణను అందిస్తానని. ఈ సంస్థ యూనివర్సల్ డిక్లరేషన్, ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్టికల్ 1 నుండి ఆర్టికల్ 30 ఆదారంగా రక్షణ చట్టం తో పని చేస్తున్నందున, ఎక్కువ గాని అవసరంలో ఉన్న ప్రజలకు సహాయం చేయడానికి క్రమం తప్పకుండా వివిధ సామాజిక కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని, మానవ హక్కుల పరిరక్షణ సేవలో చేర్చుకొని, మానవ హక్కుల కై పోరాడి చైతన్యాన్ని కలిగించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు.

## కోతుల బెడద నుండి ప్రజలను కాపాడండి .సిపిఎం పార్టీ .

**ప్రభాత వార్త వాజేడు**





కోతుల బెడద నుండి మండల ప్రజలను పంట పొలాలను కాపాడాలని కోరుతూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వాజేడు మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి మాట్లాడుతూ మండల ప్రజలు గత కొంతకాలంగా కోతుల బారి నుండి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, కోతుల ఇళ్లలోకి దూరి ఇళ్లను ధ్వంసం చేస్తున్నాయని, ప్రజలపై దాడికి పాల్పడుతూ వారి పంట పొలాలను నాశనం చేస్తున్నాయని, కోతుల నివారణ చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో మండల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు గురవుతారని, అందువలన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని చట్టం తీసుకురావాలని, ఫారెస్ట్, గ్రామపంచాయతీ శాఖల ఆధ్వర్యంలో కోతులను పట్టుకొని అడవులలో వదిలేయాలని కోరుతూ, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు దామోదర్,బచ్చల కృష్ణ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పత్యేక బస్సు సర్వీస్ ప్రారంభం..

**ప్రభాత వార్త వాజేడు** వాజేడు కళాశాల విద్యార్థుల కోసం పేరూరు నుండి ఏటూరునాగారం వరకు ప్రత్యేక బస్సు సర్వీస్ ను సోమవారం వరంగల్ డిపో మేనేజర్ అర్పిత పేరూరు లో ప్రారంభించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దివాకర సూచనల మేరకు వరంగల్ డిపో 1, ఆర్ ఎండి, విజయ భాను, డిప్యూటీ ఆర్ ఎమ్ డి భాను కిరణ్ ఆదేశాలతో ఈ బస్సు సర్వీస్ ప్రారంభించినట్లు డి.ఎమ్ తెలిపారు.ఈ ప్రాంత విద్యార్థులతో పాటు ప్రజలు కూడా ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆమె అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేని ఈ ప్రాంతానికి, బస్సు ను నడపడం పట్ల గ్రామస్తులు విద్యార్థులు బస్సు కి తోరణాలు అలకరించి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. విజయకుమార్ , లెక్చరర్ డా.అమ్మిన శ్రీనివాసరాజు, సూపర్ వైజర్ రవీందర్ గ్రామ పెద్దలు గుడివాడ సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మహిళ మృతి.

**వెంకటాపురం,ప్రభాత వార్త**



వెంకటాపురం మండలం నేలారిపేట గ్రామంలో అనారోగ్యంతో మహిళ మృతి చెందిన సంఘటనతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నేలారిపేట గ్రామంలో మృతురాలైన సంగం సమ్మక్క (60) అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు.గత రెండు నెలలుగా కడుపునొప్పితో బాధపడుతున్నట్లు మృతురాలి కుమారుడు సంగం బుచ్చన్న ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు .అనారోగ్యంతో బాధపడుతున్న సమ్మక్కకి వైద్యం చేపించి మందులు వాడుతున్నట్లు తెలిపారు.గత రెండు రోజుల నుండి తీవ్ర కడుపునొప్పి రావడంతో తీవ్ర అవస్థ పడేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఎంత మందులు వాడినా కడుపునొప్పి తగ్గపోవడంతో వృద్ధాప్యంలో నా కుటుంబ సభ్యులకు భారం కాకూడదని ఆవేదన చెందేదని తెలిపారు. రాత్రి అందరం భోజనం చేసి నిద్రపోయినట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకు నిద్రలేచి చూడగా తల్లి కనిపించకపోవడంతో వెతుకుతున్న క్రమంలో ఇంటి ముందు ఎదురుగా ఉన్న బావి వద్ద చెప్పులు కర్ర కనిపించినట్లు తెలిపారు.కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా బావిలో మృతిరాలు సమ్మక్క తెలియాడుతున్నట్లు తెలిపారు.గ్రామస్తుల సాయంతో బయటకు తీసినట్లు తెలిపారు. కుమారుడు సంగం బుచ్చన్న పిర్యాదు మేరకు ఎస్సై కొప్పుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆసరా పింఛన్లు పెంచాలంటూ తహసిల్ కార్యాలయాన్ని ముట్టడించిన పింఛన్ దారులు

*ధర్మసాగర్ సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)*

:పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో తహసిల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగినది. అందులో భాగంగా సోమవారం ధర్మసాగర్ తహసిల్దార్ కార్యాలయం ముందు గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఆధ్వర్యంలో వృద్ధులు వితంతువులు వికలాంగులు గీత నేత వికలాంగుల దివ్యంగుల తో తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తను ఆసరా పెన్షన్ దారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి తక్షణమే వృద్ధులకు వితంతువులకు గీత నేతకార్మికులకు 2000వేల నుండి 4000 వేల వరకు పెంచాలని వికలాంగులకు 4000వేల నుండి 6000వేల కు పెంచాలని నరాలు చచ్చుబడి మంచానికి పరిమితమైన దివ్యంగులకు 15000 వేల రూపాలు పెంచాలని తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. ఇట్టి



విషయాన్ని తహసీల్దార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుక వెళ్లాలని తహసీల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ వీ హెచ్ పీ ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మండల ప్రధాన కార్యదర్శి గంటె లక్షి ్మ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ సహాయ కార్యదర్శి అనిల్ మాదిగ మండల నాయకులు కొట్టె శంకర్ మాదిగ పుట్ట ప్రణయ్ మాదిగ కొట్టె భాస్కర్ మాదిగ బొడ్డు ప్రశాంత్ హరీష్ చేయూత వృద్ధులు వితంతువులు గీత నేత వికలాంగుల దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సాంబ శివ రావు పై అక్రమ కేసు ఎత్తి వేయాలి

*ప్రభాతవార్త సుబేదారి:.*

.ఖమ్మం ఉమ్మడి జిల్లా టీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ సాంబశివరావు పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజె ( హెచ్.. 143) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఆర్ లెనిన్ ప్రభుత్వన్ని కోరారు. సాంబశివరావు కేసులని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజె (హెచ్ 143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారము హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజె (హెచ్ 143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్ మాట్లాడుతూ రైతులు ఎదురుకుంటున్న యూరియా సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ఖమ్మం టీ న్యూస్ ప్రతినిధి సాంబశివరావు న్యూస్ కవరేజ్ చేయగా, పోలీసులు నిరంకుశంగా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే జర్నలిస్ట్ సాంబశివరావు పై పోలీసులు అక్రమ కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని లెనిన్ డిమాండ్



చేశారు. జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి అర్షం రాజ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా టీ న్యూస్ ప్రతినిధి సాంబశివరావు రైతులు యూరియా కోసం పడుతున్న బాధలు ఇబ్బందులను పాలకుల దృష్టికి తీసుకురావడం కోస్ న్యూస్ కవరేజ్ చేస్తే, ప్రభుత్వం పోలీసు అధికారుల తో కుట్ర పూరితంగా తప్పుడు కేసులు పెట్టిందని ఆరోపించారు. రాష్ట్రం లో జర్నలిస్టుల పై దాడులు, అక్రమ కేసులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల కు ఇచ్చిన ఏఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. నిరసన కార్యక్రమం లో జిల్లా కమిటీ నాయకులు వేణు, రవికాంత్, సత్యనారాయణ, ఆదర్శ్, రాజేందర్, గొట్టే వెంకన్న, ప్రశాంత్, కృష్ణ, రఘు, సంజీవ్, రఘు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.




## అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టరాదు

*ధర్మసాగర్ సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):*



ధర్మసాగర్ గ్రామప్రజలకు ధర్మసాగర్ గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పత్రిక ముఖంగా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామ పంచాయితీ అనుమతులు లేకుండా గ్రామస్తులు ఇంటి నిర్మాణాలు చేపట్టరాదని చేపట్టినట్లయితే కరెంటు మీటర్ వాటర్ కనెక్షన్ ఇంటి నెంబర్ ఇవ్వబడవని (భవిష్యత్తులో ఇల్లు అమ్మడానికి వీలుండదని ) కనుక అనుమతులు తీసుకొని ఇంటి నిర్మాణాలు చేపట్టాలని అప్పుడే భవిష్యత్తులో ఇల్లుకు సంబంధించిన ఎటువంటి సమస్యలు తలెత్తవని ధర్మసాగర్ గ్రామ ప్రజలకు సూచన చేశారు. 202526 సంవత్సరము కు సంబంధించిన ఇంటి పన్నులను కూడా సకాలంలో ప్రతి ఒక్కరు చెల్లించి గ్రామ పంచాయితీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని కోరారు.

## నందమూరి తారక రామారావు నేషనల్ అవార్డు గ్రహీత హెడ్ కానిస్టేబుల్ జి జయరాజు

*సెప్టెంబర్15 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)*



మడికొండ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న జి. జయరాజు ఉద్యోగం తో పాటు తను చేస్తే ఎన్నో సేవా కార్యక్రమాలను గుర్తించిమదర్ సర్వీస్ సొసైటీ విజయవాడ వారి యొక్క ఆధ్వర్యంలో సంస్థ ఫౌండర్ మల్లాది ప్రసాద్ రావు గారి ఆధ్వర్యంలో విజయవాడలోని అక్కినేని నాగేశ్వరరావు కళాక్షేత్రం గాంధీనగర్ విజయవాడ నందు వివిధ రాష్ట్రాల నుంచి ఎన్నిక చేయబడిన వారి లో అవార్డు గ్రహీత మడికొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జి. జయరాజు ఒకరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినిమా ఆర్టిస్టులు అయిన పృథ్వి రాజు, రజిత సిండే చేతుల మీదుగా నందమూరి తారక రామారావు నేషనల్ అవార్డు బహుకరించారు. ఈ సందర్భంగా మడికొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది, బంధువులు తదితరులు అభినందనలు తెలిపారు.

# హనుమకొండ తహసిల్దారి కార్యాలయం ముట్టడి

.“పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటాం .

*సెప్టెంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బొక్క రాజేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ హనుమకొండ మండల అధ్యక్షులు అధ్యక్షతన హనుమకొండ జిల్లా లోని హనుమకొండ మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడించడంజరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీనీ నెరవేర్చే వరకు వికలాంగులకు 6000 పెన్షన్. చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి 20 నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న 10 లక్షల మందిని రేవంత్ రెడ్డి పచ్చిమోసం చేశారని, మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. మందకృష్ణ మాదిగ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యచరణలో భాగంగా సోమవారం హనుమకొండ జిల్లాలోని హనుమకొండ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే వేలాది మందితో పెన్షన్ దారులతో ముట్టడించామని తెలిపారు. ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవీయ కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు, లేనిపక్షంలో ఈనెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వేలాది గ్రామ పంచాయతీల ముందు నిరవధిక దీక్ష ధర్నా కొనసాగిస్తామని హెచ్చరించారు. మరియు పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్ కు అనుకూలంగా కోట్లు వేయరని హెచ్చరించారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా 10 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ముఖ్యమంత్రి మొండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు . అనంతరం హనుమకొండ మండల తహసిల్దారి ని కలిసి పెన్షన్లు పెంచే విధంగా నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ హనుమకొండ మండల కో ఇన్చార్జి ఎర్ర రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ హనుమకొండ మండల ఉపాధ్యక్షులు రేణిగుంట్ల రాజేందర్ మాదిగ, ఇమ్మడి రాజు మాదిగ, ఇమ్మడి కిరణ్ మాదిగ, దూడపాక రాజు మాదిగ, మోరే అనిల్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ, మరియు వృద్ధులు, వికలాంగులు, వితంతులు చేయూత పెన్షన్ దారులు పలువురు ,, వివిధ డివిజన్ల నుండి నుండి హాజరు కావడం జరిగింది.

## బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల బకాయిలు విడుదల చేయాలి

*పరకాల సెప్టెంబర్ 15 (ప్రభాత వార్త)*



ఎస్టీ విద్యార్థులకు అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు సంబంధించి బకాయిలను ప్రభుత్వం తక్షణం విడుదల చేయాలని చైతన్య ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకానికి నిధులు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. ఈ కారణంగా పలు ప్రైవేట్ పాఠశాలల, పేద విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఆ బకాయిలను విడుదల చేయాలని, లేకుంటే ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణ యోధుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

**సాయుధ పోరాట చరిత్ర వక్రీకరిస్తున్న పాలకులు**

**తెలంగాణ విలీనంపై మాట్లాడే హక్కు బీజేపీకి లేదు**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**వరంగల్‌లో ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు**

వరంగల్ జిల్లా ప్రతినిధి,15 సెప్టెంబర్, ప్రభాత వార్త

తెలంగాణ విలీనం దినోత్సవంపై మాట్లాడే హక్కు బిజెపికి ఎంతమాత్రం లేదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా వరంగల్ లోని అబ్బూనస్ ఫంక్షన్ హాల్ లో సాయుధ పోరాట వారోత్సవాల సభ ఘనంగా నిర్వహించారు. మొదట పోచమ్మ మైదాన్ లోని చెన్నబోయిన కమలమ్మ అప్పన్న విగ్రహాలకు నివాళులు అర్పించిన అనంతరం పోచమ్మ మైదానం నుండి అబ్బూనస్ ఫంక్షన్ హాల్ వరకు సిపిఐ జిల్లా సమితి ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్



బాష్మియా అధ్యక్షతన జరిగిన సాయుధ పోరాట వారోత్సవాల సభలో తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారానే ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లభించాయని, కానీ తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రను పాలకులు వక్రీకరిస్తున్నారని అన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కపట నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందుకేనని, నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్ర ఏమాత్రం లేదన్నారు. పైగా తెలంగాణ పోరాటాన్ని హిందూ,ముస్లీం మద్య జరిగిన గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం సరికాదని అన్నారు. ప్రజలను పీడించిన దొరలు, దేశ్ ముఖ్ లకు నైజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నైజాం సర్కారు పై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందన్నారు. ఆ పోరాటంలో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. వెంకటరాములు, మేకల రవి, సిరబోయిన కరుణాకర్, జిల్లా నాయకులు దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్,బుస్సా రవీందర్, గుండె బద్రి, ఆరెల్లి రవి, అక్కపెల్లి రమేష్, ఎండి అక్బర్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదెల్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల బరిలో చెన్నమల్ల చైతన్య

**-తెలంగాణ ఉద్యమ కెరటంగా చైతన్య పేరు**

**-బిఆర్ఎస్ పార్టీ అధినాయకులతో తసంబంధాలు**

నల్లబెల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

వరంగల్ కరీంనగర్ రెండు జిల్లాలలో ఉద్యమ కెరటంల పేరుగాంచి తండ్రి అడుగుజాడల్లో ఆశయాల నెరవేర్చడానికై రిజర్వేషన్ కలిసొచ్చి,



బిఆర్ఎస్ పార్టీ ఆదేశిస్తే వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల ఎంపీపీ లేదా జడ్పీటీసీ బరిలో మండలంలోని నారక్కపేట గ్రామ మాజీ సర్పంచ్ కీ.శేచెన్నమల్ల నర్సయ్య పెద్ద కుమారుడు చెన్నమల్ల చైతన్య పోటీకి సిద్ధంగా ఉన్నట్టు విశ్వాసనీయ సమాచారం.నారక్కపేట నుండి ఎంపిటిసి బరిలో ఉన్నట్లు ప్రచారం.. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రియ శిష్యులు తెలంగాణ ఉద్యమ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తోపాటు తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ సర్దార్ రవీందర్ సింగ్,మాజీ రాష్ట్రమంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్, అడుగుజాడల్లో నడుస్తున్న యువ నాయకుడిగా పేరుగాంచిన చైతన్య కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ వ్యవస్థాపకులు, మాజీ ఎంపీపీ బానోత్ సారంగ పాణి సమకాలిక ఉద్యమ కారుల ప్రోత్సాహంతో ఆనాడు మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో తెలంగాణ రాష్ట్రం కోసం జేఏసీలుగా ఏర్పడి కాకతీయ యూనివర్సి టీగా సారంగపాణి, శాతవాహన యూనివర్సిటీగా చెన్నమల్ల చైతన్య,జేఏసీ చైర్మన్ గా వ్యవహరిస్తూ, చావు నోట్లో తలపెట్టి ఏకంగా ఏడు రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తన ప్రాణాలను పణంగా పెట్టి ఎన్నో కేసులు ఎదురైనా ఎదురు చూడకుండా ప్రత్యేక రాష్ట్రం కోసం జైలు జీవితాన్ని గడిపి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థి ఉద్యమ నేత మరొకసారి గులాబీ జెండా ను ఎగరేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం. ఇది



ఇలా ఉండగా మరోప క్క తండ్రి అడుగు జాడ ల్లో నడవ డమే కాక తండ్రి కమ్యూనిస్ట భావా లను పుని కి పుచ్చు కొని రాజకీయాలకు అతీతంగా సమాజంలోని



సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే వ్యక్తిగా అటు కరీంనగర్ ఇటు వరంగల్ జిల్లాలో మంచి పేరు ఉన్నట్లు సమాచారం. విద్యార్థి దశ నుండే ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించి పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా అటు విద్యార్థి సంఘాలను ఇటు మేధావి వర్గాలను ఏకం చేస్తూ అనేక కార్యక్రమంలో ముఖ్య భూమిక పోషించినట్లు పలువురు గుర్తు చేశారు. ఉద్యమ నేపథ్యం లో ఉన్న ఈ యువ కెరటం చైతన్య పై



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్. మాజీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావుల ఆశీర్వాదం సైతం ఉన్నట్టు తెలుస్తుంది. పార్టీలో అతి ముఖ్యమైన వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు ఉండడంతో స్థానిక ఎంపీటీసీ. ఎంపీపీ. జడ్పిటిసి ఎన్నికల బారిలో ముందు వరసలో ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం.




## వికలాంగుల పెన్షన్ పెంపుదలకు ధర్నా

**ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి**

ప్రభాతవార్త గీసిగొండ



గీసుకొండ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు జిల్లా నాయకులు వికలాంగుల హక్కుల పోరాట సమితి ద్వారా రాష్ట్రంలోని వికలాంగుల పింఛను 4వేల రూపాయల నుండి 6 వేల రూపాయలకు పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పింఛను రెండు వేల రూపాయల నుండి 4 వేల రూపాయలకు పెంచాలని పూర్తిస్థాయి వైకల్యం కలిగిన వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరిగా మాదిరిగా 15 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేస్తూ వినతి పత్రాలను గీసుకొండ మండల రెవెన్యూ అధికారికి సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఇతరత్రా పెన్షన్లను రెట్టింపు చేస్తామని ఎలక్షన్ మ్యానిఫెస్టోలో కూడా పెట్టడం జరిగింది. వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 22 నెలలు కావస్తున్న పెన్షన్ల పెంపుదల గురించి ఉసెత్తిన దాఖలాలు లేవు. ఇంతకంటే ఘోరమైన మోసము మరొకటి లేదని వాపోయారు. అదేవిధంగా నూతనంగా పెన్షన్లు అప్లై చేసుకున్న వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము. గీసుకొండ మండల ఇన్చార్జి గోలి సుధాకర్ ఎంఆర్పిఎస్, అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు ఇనుము పూర్ణయ్య, జిల్లా నాయకులు చిన్న పెల్లి రవి, దౌడు రమేష్ విహెచ్పిఎస్, కొంగరి మొగిలి, ఎనుముల సునీత, మంద జైపాల్, గాద మల్లికాంబ, ఇనుముల రాంబాబు రా మొదలగు వారు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ నెల 17న జరిగే ప్రజాపాలన వేడుకల ఏర్పాట్లు పూర్తి చేయాలి

**వేడుకలకు రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా, సత్య శారద**

వరంగల్ జిల్లా ప్రతినిధి,15 సెప్టెంబర్ , ప్రభాత వార్త



వరంగల్ జిల్లా కేంద్రంలో ఈనెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన వేడుకలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. అజాం జాహి గ్రౌండ్స్ లో నిర్మిస్తున్న కొత్త కలెక్టరేట్ (ఐడిఓసి) ప్రక్క ప్రదేశంలో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీ అంకిత్ కుమార్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథితో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షి ంచాలని అన్నారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, షామియానా, బారికేడింగ్, శానిటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ఏర్పాట్ల గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి ్మ, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారరాణి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛోత్సవాలను విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

స్వచ్ఛతా హీ సేవ 2025 స్వచ్ఛోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్‌లు బెన్ షాలోమ్, పింకేష్‌కుమార్‌లతో కలిసి స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల పోస్టర్‌ను జిల్లా



కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర త్రాగునీరు, పారిశుధ్య మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు స్వఛ్ఛోత్సవ్ అనే నినాదంతో స్వచ్ఛతా హీ సేవ 2025 పక్షోత్సవాలని నిర్వహించనున్నందున జిల్లాలోని ప్రతీ పౌరుడు, ప్రతీ ఉద్యోగి ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలలో శ్రమదానాలు, పిచ్చిమొక్కలు, గడ్డిమొక్కల తొలగింపు, తడి, పొడిచెత్త నిర్వహణపై ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, వాడిపడేసిన వస్తువలను కళాత్మకంగా తయారుచేసి పునర్వినియోగంలోకి తీసుకవచ్చే వస్తువులను విద్యార్థులు, మహిళా సంఘం సభ్యులు, పంచాయతీ కార్యదర్శుల చేత తయారు చేయించడం జరుగుతుందన్నారు. అలాగే పారిశుధ్యకార్మికులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించడం, రక్షణ కిట్లను పంపిణీచేయడం, స్వచ్ఛతా ర్యాలీ, రన్, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలతోపాటు వ్యాసరచన, కవిత, వక్తృత్వపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చెత్తపేరుకపోయిన, సమస్యాత్మక స్థలాలు గుర్తించి శుభ్రంచేయడం తదితర పనులు చేపట్టాల్సి ఉంటుందని, వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్‌డీలో గోపీరామ్, డీఎస్ వెంకన్న, డీఆర్‌డీఓ వసంత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా విజ్ఞప్తులకు సత్వరమే పరిష్కారం

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

గ్రీవెన్స్‌లో ప్రజలు వారి వారి సమస్యలపై అందించిన ప్రజా విజ్ఞప్తులను



పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆయా సంబంధిత శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్‌లో గ్రీవెన్స్‌డే సందర్భంగా అదనపు కలెక్టర్‌లు బెన్నా లోమ్, పింకేష్ కుమార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సంబంధిత అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి 90 దరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్రీవెన్స్‌డే లో జిల్లా రెవెన్యూ అధికారి, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని జనగామ, స్టేషన్గన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డిఎస్ వెంకన్న, గ్రామీణ అభివృద్ధి అధికారిని వసంత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

*నర్మెట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

బాలల చట్టాలపై ప్రతీఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కేసు వర్కర్ లింగాల ప్రశాంత్ అన్నారు. నర్మెట



మండలంలోని మచ్చుపాడులో విద్యార్థులు, యువత, ప్రజలతో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించిన అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు గోపగోని విజయకుమార్, సబిత, పరుశయ్య, పంచాయితీ కార్యదర్శి దామెర వంశీ తదితరులు పాల్గొన్నారు.

# స్వస్తనారి సశక్తపరివార్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*జనగామ టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

స్వస్తనారి సశక్తపరివార్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్‌లో స్వస్త నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్నా లోమ్‌లతో కలిసి కలెక్టర్ సంబంధిత విభాగాలతో సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్య సమాజంకోసం సంరక్షణ సేవలద్వారా మహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్త నారి సశక్త పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని ఈనెల 17నుండి అక్టోబర్ 2వరకు ఎఎఎం/పీహెచ్‌సీ/సిహెచ్‌సీ/జీజీహెచ్ లోజరుగుతుందని, ఇందులో భాగంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేసి మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ కొరకు ప్రత్యేక వైద్యనిపుణులచేత స్త్రీ సంబధిత, జనరల్ మెడిసిను, చర్మ, కంటి, దంత, చెవి, గొంతు, నాలుక సంబధిత మొదలగు సేవలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంను వర్చువల్ విధానంలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలో ప్రజాప్రతినిధులు చేతులమీదుగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తారని, అందులో భాగంగా మెగాఆరోగ్య శిబిరం ఎంసీహెచ్ చంపక్‌హిల్స్‌లో ఈనెల 17వ తేదీన ఉదయం 10గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 17 నుండి అక్టోబర్ 2వరకు కొనసాగుతుందని, జిల్లాలోని మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఆరోగ్య సేవలు పొందాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ, స్టషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిఆర్డీఓ వసంత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెల్ది మోడల్ విద్యార్థికి కరాటేలో గోల్డ్‌మెడల్

*రఘునాథపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

హైదరాబాద్ నగరంలో ఐకిడో కరాటే వారు నిర్వహించిన కరాటే ఛాంపియన్ షిప్‌లో వెల్ది మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థి సిద్ధార్థ గౌతమ్‌కు బ్రౌన్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ లభించింది. ఈ విద్యార్థి గత నాలుగు సంవత్సరంల నుండి స్పార్క్స్ కాయ్ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా సంస్థలోనీ కోచ్ అనిల్ దగ్గర శిక్షణ పొందుచున్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ గౌతమ్‌ను వెల్ది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, కట్ట రాజు, మల్లం శ్రీధర్, దారం శ్రీను, మోహన్ రావు, తుమ్మ రవి, రామకృష్ణ స్వామి, వ్యాయమ ఉపాధ్యాయులు రాజయ్య, వాసుదేవ్, బాలరాజు అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి చదువుతోపాటు కరాటే లాంటి విద్యలను నేర్చుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.






# ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల మహోత్సవం

*జనగామ టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో సోమవారం జనగామ మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల మహోత్సవం మండల విద్యాశాఖాధికారి గురిజాల శంకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో ఉప్పుగళ్ల సంపత్ ముఖ్యఅతిథిగా, జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మహిపాల్ (పిఆర్టియు), చంద్రశేఖర రావు (యుటిఎఫ్), షాడరవి (ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం), కొయ్యడ వేణుగోపాల్ (పండిత పరిషత్),




గంగిశెట్టి మనోజ్ కుమార్ (తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం) హాజరయ్యారు. ఈ సమావేశంలో మండలంనుండి 25మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానం చేశారు. అలాగే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న జనగామ మండల ఉపాధ్యాయులు 8మందిని, 2025 విద్యా సంవత్సరంలో పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయులు పదిమందిని ఘనంగా సన్మానించారు. సమావేశంలో గౌరవ మండల అభివృద్ధి అధికారి ఉప్పుగల సంపత్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్యను మరింత పెంచుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులను మరింత ఉన్నతులుగా తీర్చిదిద్దాలని, ఈ అవార్డులు మీకు మరింత బాధ్యతను పెంచుతాయని జనగామ జిల్లాలోని మన జనగామ మండలం విద్యాభివృద్ధిలో ముందంజలో ఉండాలని కోరారు. కార్యక్రమంలో జనగామ మండలసంఘ బాధితులు బోగ్గారపు శ్రీనివాస్, మరియాల రమేష్, అప్సర్, రాజారెడ్డి, చొక్కాయ్య, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ ఎస్‌పీ ని కలిసిన రంజిత్‌రెడ్డి

*చిల్పూర్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పొలాపెల్లి రంజిత్‌రెడ్డి సోమవారం నాగర్ కర్నూల్ వెళ్లి జిల్లా ఎస్.పి. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపి ఎస్ ను నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ యాశ్వంత్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**-నర్సంపేటలో బారులు తీరిన రైతులు**

నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

యూరియా బస్తాల కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. గత నెల రోజుల నుంచి యూరియా కొరత ఏర్పడటంతో రైతులు తమ పంటలను రక్షించుకోవడానికి యూరియా బస్తాల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఏ గ్రామంలో చూసినా పట్టణాల్లోన్ల చూసిన యూరియా బస్తాల కోసం నిద్రహారాలు మాని క్యూలు కడుతూనే ఉన్నారు. సోమవారం పట్టణంలోని సొసైటి ఆవరణంతో పాటు మన గ్రోమోర్ సెంటర్ల ముందు యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరారు. ఒక పక్క



వర్షలు దంచి కొడుతున్నప్పటికి యూరియా కోసం తిప్పలు తప్పడం లేదు డివిజన్‌లో పత్తి వరి తో పాటు మొక్కజొన్న పంటలను అధికంగా సాగు చేశారు. ఈ సంవత్సరం యూరియా కొరత ఏర్పడటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా కొరతకు కారణాలు ఏంటో తెలియదు కాని రైతులు మాత్రం ఎక్కడ యూరియా బస్తా దొరుకుతుందో అని వెంపర్లు అడుతున్నారు. యూరియా కొరతను రాజకీయ కోణంలో ఆలోచిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పర విమర్శలు చేసుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. యూరియా కేంద్ర ప్రభుత్వం పార్టీ పంపిణీ చేయాల్సి ఉండగా ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీని దుమ్మెత్తి పోస్తున్నాయి. అధికార ప్రభుత్వం మాత్రం కావాలనే యూరియా కొరత సృష్టిస్తుందని విమర్శిసుంది. ఏదేమైనప్పటికి రైతులు మాత్రం యూరియా కోసం పడరాని పాట్లు పడుతూనే ఉన్నారు.

# నర్సంపేట వార్త

## జువాలజీ లో అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్**

నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో 20252026 విద్యాసంవత్సరానికి జువాలజీ లో అతిథి అధ్యాపకుల పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశానుసారంగా జువాలజీ సబ్జెక్ట్ లో ఒక్క గెస్ట్ ఫాకల్టీ ఖాళీ ఉన్నట్లు తెలిపారు. పీజీ లో ఓసీ బీసీ లకు 55 శాతం, ఎస్సీ ఎస్టీ లకు 50 శాతం మార్కులు ఉండాలని, పీహెచ్డి, నెట్, సెట్, స్లేట్ వంటి అదనపు అర్హతలు ఉండి బోధన అనుభవం కల వారికి ఎంపిక లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హత, ఆసక్తి కల అభ్యర్థులు తమ బయోడాటా, తగిన ధ్రువపత్రాలతో కళాశాలలో 1709 2025 సాయంత్రం 430 వరకు సమర్పించాలని తెలిపారు.

## క్రమశిక్షణనే విద్యార్థి ఎదుగుదలకు పునాది

**-టిసాట్ ద్వారా విద్యార్థులకు అవగాహన**

నల్లబెల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఆ విద్యే వారి ఎదుగుదలకు పునాదిగా మారుతుందని మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లడే రవీందర్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా టీ సాట్ ఛానల్ ద్వారా ప్రసారమైన విలువల విద్య అంశాన్ని విద్యార్థులకు పాఠశాలలో వీక్షి ంప చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, యోగా వల్ల ఉపయోగాలు, విద్యను అభ్యసించడం వల్ల ఉపయోగాలు, డ్రగ్స్ లాంటి వాటి వల్ల కలిగే నష్టాలకు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదువుకొని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేస్తే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఏకాగ్రతతో విని ఆనందం వ్యక్తం చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు బద్రినాథ్ శోభారాణి గోవర్ధన్ రాంబాబు రవికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

నల్లబెల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని కాకతీయ బ్రిలియంట్ స్టార్ కరస్పాండెంట్ ఎ. కమలాకర్ రావు పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం కేబీఎస్ స్కూల్ ప్రాంగణంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 తో పాటు 17 సంవత్సరాల నల్లబెల్లి దుగ్గొండి మండలాలకు సంబంధించిన బాల బాలికలకు కోకో కబడ్డీ తోపాటు వాలీబాల్ డివిజన్ లెవెల్ సెలక్షన్ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమలాకర్ రావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని ఈ రెండింటిని సమానంగా, స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ క్రీడల్లో గెలుపొంది ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడలకు పంపించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి రాజిరెడ్డి ప్రిన్సిపల్ జి రణధీర్ రెడ్డి ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జి రవీందర్ (సీనియర్ ఫిజికల్ డైరెక్టర్) సీనియర్ క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హిందీ దివాస్ సంబరాలు

నల్లబెల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



సెప్టెంబర్ 14 రోజు సెలవు దినం కావడంతో 15వ తేదీ సోమవారం రోజున ఘనంగా హిందీ దివాస సంబరాలు నిర్వహించినట్లు శనగరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫ్రాన్సిస్ జేవియర్ పేర్కొన్నారు. శనిగరం ప్రభుత్వ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ అబ్దుల్ రవూఫ్ అధ్యక్షతన జరిగిన హిందీ దివాస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో హిందీ భాష ఐదవ అతిపెద్ద భాషగా ప్రఖ్యాత గాన్చిందని ఆయన గుర్తు చేశారు. అందుకే ప్రపంచంలో అత్యధికంగా హిందీ మాట్లాడతారని ఆయన తెలియజేశారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పుస్తకంలో భారతదేశ అధికార భాష హిందీ భాషగా గుర్తింపు ఇచ్చారని వారు గుర్తు చేశారు. అనేక భాషలతో భిన్నత్వాన్ని కలిగి ఉన్న భారత దేశంలో భాషా పరమైన ఏకత్వాన్ని తీసుకువచ్చిన ఘనత కేవలం ఒకే ఒక్క హిందీ భాషకు దక్కుతుందన్నారు. భారత జాతీయ ఉద్యమంలో అఖిలభారతాన్ని జాగృతం చేసి ఏకతాటి పై నడిపించేందుకు ఉపయోగపడిన భాష హిందీ అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి హిందీ భాషను నేర్చుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం హిందీ భాషలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించడంతోపాటు ఉపన్యాస పోటీలు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నటరాజ్ శ్రీనివాస్ మంజుల వెంకట్రాజ్యం నరసయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



కులం పేరుతో దూషించి హేలన చేసి కించ పరిచిన ప్రభాకర్‌రెడ్డి అనే వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని నెక్కొంద రోడ్డులో మధుసూదన్‌రెడ్డి అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపడుతుండగా మాస్ శివకుమార్ మాదిగ అనే వ్యక్తి ఇంటి పనులను చూసుకుంటున్నాడు. పక్కనే ఉంటున్న సిద్దార్థ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఇంటినిర్మాణానికి అడ్డు పడుతున్నాడు. ప్రతి రోజు శివకుమార్‌ను కులం పేరుతో దూషిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. నీవు ఎవడివి ఇక్కడ నీకు ఏమి పని అంటూ దుర్భాషలాడుతూ కులం పేరుతో దూషిస్తూ నిత్యం బెదిరింపులకు గురి చేస్తున్నాడన్నారు. ఇట్టి విషయమై శివకుమార్ ఈ నెల 9న స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కులం పేరుతో దూషించిన ప్రభాకర్‌రెడ్డిపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారము నర్సంపేట మండలంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం భోజ్యా నాయక్ తండ గ్రామంలో సోమవారం నిర్వహించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కావున ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేసే పార్టీ గెలుపుకు సహకరించాలి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అధ్యక్షుడు కత్తి కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ అన్నారు అలాగే ఈ గ్రామంలో నూతనంగా పూర్తి కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. భోజ్యా నాయక్ తండ గ్రామ పార్టీ అధ్యక్షునిగా భూక్య లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర మంగులాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీర కిషన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జిరాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ పెండ్యాల మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బొజ్జ ఐలయ్య, దౌడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్‌కు ఘన నివాళి

నల్లబెల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తు ఆత్మహత్య చేసుకున్న ఏలేటి సోమిరెడ్డి కి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పి రవితో పాటు సిబ్బంది సోమవారం ఘన నివాళి అర్పించారు. ముందుగా మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం సోమిరెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రభుత్వం ఆ మృతుడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శారదామని జూనియర్ అసిస్టెంట్ శైలజ పరంజ్యోతి టైపిస్టు గంగాధర్ కంప్యూటర్ ఆపరేటర్లు రఘువరన్ రజనీకాంత్ అఫ్రోజ్, మనీ, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ చాతగాని తనం వల్ల స్ట్రక్చర్ మీటింగ్ వాయిదా

**భూపాలపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త**

సింగరేణిలో గుర్తింపు సంఘం గా కొనసాగుతున్న ఏఐటీయూసీ చేతగాని తనం వలన స్ట్రక్చర్ మీటింగ్ వాయిదా పడిందని ఐఎన్టియుసి భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బెతెల్లి మధుకర్ రెడ్డి ఆరోపించారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 12 న హైదరాబాద్ సింగరేణి భవన్ లో స్ట్రక్చర్ కమిటీ సమావేశం, అదే రోజు జెసిసి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఏఐటీయూసీ ఒత్తిడి వల్ల 12 న జరిగే జెసిసి సమావేశం 13 కి వాయిదా పడిందని అన్నారు. గత 15 రోజులుగా స్ట్రక్చర్ సమావేశంలో బ్రహ్మాండమైన అగ్రిమెంట్లు చేస్తాం అని, అన్ని గనులు, డిపార్ట్మెంట్ ఇళ్లలో మీటింగ్ లు పెట్టి ఉదర గొట్టిన ఏ ఐ టి యు సి నాయకులు చర్చలో పాల్గున కుండానే ఎందుకు బహిష్కరించారనీ అన్నారు.కనీసం చర్చలో పాల్గొని సానుకూల నిర్ణయం చేయకపోతే బైకాట్ చేస్తే ఒక అర్థం ఉండేదనీ, ఇది మీ చాతకాని తనమా లేక మీ ఎమ్మెల్యే అహంకార చర్యనా అని ప్రశ్నించారు. సింగరేణి లో ప్రధానమైన డిమాండ్లు 35 !! లాభాల వాటా ప్రకటన , పర్క్స్ మీద ఐటీ మాఫీ, మారుపేర్ల మార్పు , మెడికల్ బోర్డు రివ్యూ , నిర్వహణ, 190/240 పూర్తి చేసిన వారికి ప్రమోషన్స్, పేడింగ్ లో ఉన్న అనేక సమస్యలను ఎజెండా లో పెట్టి సమావేశాన్ని బహిష్కరించటం తో రేపు కార్మికులకు ఏం సమాధానం చెప్తారనీ డిమాండ్ చేశారు. బహిష్కరణ మూలంగా 13 న ఐ ఎన్ టి యు సి తో జరిగే సమావేశం కూడా వాయిదా పడిందనీ అన్నారు. గుర్తింపు సంఘం గా గెలిపిస్తే కార్మికుల సమస్యలు పక్కన పెట్టి మీ ఎమ్మెల్యే అహంకార పూరిత చర్య వల్ల సమావేశాలు కాకుండా చేయటం సమస్యలు పెండింగ్ లో పట్టడానికా, ఇప్పటికైనా మీ ఎమ్మెల్యే అహంకారాన్ని పక్కన పెట్టి కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి దృష్టి సాధించాలని హితువు పలికారు.ఏఐటీయూసీ నాయకులకు డిస్మిస్ కార్మికులు, మారుపేర్ల కార్మికులు, మెడికల్ బోర్డు కార్మికుల గోస తగులుతుందని హైదరాబాద్ కు పైవారుఅందరు పిల్లాపాపలతో సి!! ఎండి ఆఫీస్, డిప్యూటీ సిఎం బట్టీ విక్రమార్క ని కలవాలని వస్తే కనీసం వాళ్ల వైపు చూడ కుండా వెళ్లిన ఏఐటీయూసీ నాయకులు వీళ్ళ వల్లే లాభాల వాటా లేటు అవుతుందన్నారు. సింగరేణిలో అవినీతి గురించి కవిత మాట్లాడడం దయాలు వేదాలు వల్లించినట్లు అవుతుందని ఐ ఎన్ టి సి నాయకులు మధుకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలుగా 10 సంవత్సరాల పాటు కొనసాగి సింగరేణిలో పలు అవినీతి అక్రమాలకు పాల్పడి సంస్థను పీల్చిపి చేసిన కవిత మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల విషయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత అనేక హామీలను ఇచ్చి గని కార్మికులను మోసం చేయడం జరిగిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థ కు విద్యుత్ సంస్థ వేల కోట్ల రూపాయలు బకాయి పడగా చెల్లించడం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశం లో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య, రఘుపతి రెడ్డి. జనరల్ సెక్రటరీ పసునూటి రాజేందర్, కేంద్ర మహిళా అధ్యక్షురాలు మద్దినేని శేషరత్నం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ రత్నం సమ్మిరెడ్డి, స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, చిప్పకుర్తి రమేష్, బ్రాంచ్ సెక్రటరీలు కుడుదుల శంకర్, రవి కిరణ్, ఆలీం, పిట్ సెక్రటరీలు ఎస్ సమ్మయ్య, పి కృష్ణ, గట్టు రాజు, లక్షీ క్మనారాయణ, సంగ శ్రీనివాస్, కుమార్, మహబూబి, సంపత్, చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు




# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బహుమతులు గెల్చుకున్న కార్మికులకు అభినందనలు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



రామగుండం 2 ఏరియా లో జరిగిన జోనల్ మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్ లో భూపాలపల్లి ఏరియా కి చెందిన ఉద్యోగులు బహుమతులు గెలుచుకోవడం జరిగింది. వీరిని స్థానిక జిఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి వారిని అభినందించారు. జిఎం మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత ఇన్ని బహుమతులు భూపాలపల్లి ఏరియా గెలుచుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇదే స్ఫూర్తి తో రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువ బహుమతులు గెలుచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, ఏటీఎం జ్యోతి, ఏటీఎం సివిల్ రవి కుమార్, ఏరియా రక్షణ అధికారి ప్రసాద్, రెస్క్యూ ఇన్చార్జి పూర్ణ చందర్, ఇతర అధికారులు, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు. భూపాలపల్లి ఏరియా రెస్క్యూ కాంపిటీషన్ లో గెలుచుకున్న బహుమతులు ఫస్ట్ ఎయిడ్ ఓవరాల్ ఫస్ట్ , ఓవరాల్ రెస్క్యూ రికవరీ రెండవ స్థానం, ఓవరాల్ రెస్క్యూ టీమ్స్ లో రెండవ స్థానం. సింగరేణి లో మొట్ట మొదటి గా రెస్క్యూ కాంపిటీషన్ లో పాల్గొన్న మహిళా ఉద్యోగులలో 6 గురు ఉద్యోగులు భూపాలపల్లి నుండి ప్రాతినిథ్యం వహించి అన్ని విభాగాలలో మంచి ప్రదర్శన చేశారు. ఈ రెస్క్యూ కాంపిటీషన్ లో దీప్తి , స్వాతి, స్వాతి, అనూష, షైనీ, సంధ్యా రాణి. ప్రమోద్, భాను, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, శ్రావణ్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఓదెలు**

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయ ముట్టడి**

**చిట్యాల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు వృద్ధాప్య, వితంతు, చేనేత, టాటి టాపర్లు, బీడీ కార్మికుల, వికలాంగుల పింఛన్లను పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నేరెళ్ల ఓదెలు మాదిగ డిమాండ్ చేశారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. పింఛన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకుడు ఓదెలు హాజరై మాట్లాడారు. గత 22 నెలలుగా మందకృష్ణ మాదిగ ఆసరా పింఛన్ దారులకు అండగా నిలిచి పోరాడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం స్పందించి , ఆసరా పింఛన్లను పెంచి, తన చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. లేదంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్థానికల సంస్థల ఎన్నికల్లో అత్యధిక శాతం ఉన్న పింఛన్ దారులు తగిన గుణపాఠం చెప్పనున్నారని అన్నారు. కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా నాయకుడు జేరిపోతుల ఓదెలు, సిపిఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, మండల నాయకులు జిల్లెల్ల కోశాలు, దుర్గయ్య, ఐలయ్య, రాజమ్మ, లక్షి త్రి, భద్రయ్య, రాజయ్య, చేరాలు, బోట్ల రవి, వివిధ గ్రామాల నుండి వచ్చిన పింఛన్ దారులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ఉద్యోగుల సమ్మెకు మద్దతు

**భూపాలపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి పట్టగిరిజన హాస్టల్ లో పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినింజెంట్ వర్కర్ల నాల్గవ రోజు నిర్వహిక సమ్మెకు మద్దతుగా తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్చార్జ్ రవి పటేల్ మద్దతు ప్రకటించడం జరిగింది. గిరిజన సంక్షేమ హాస్టల్లో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోని వెంటనే జీవో నెంబర్ 64 ను రద్దు చేయాలని అలాగే వారికి సెలవులతో కూడిన వేతనం చెల్లించాలని పండగ సెలవులు ఉద్యోగ భద్రత వారసత్వ ఉద్యోగం తదితర వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున వర్కర్స్ తో కలిసి విలే దీక్షలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్, జినుకల శ్రీనివాస్, పిట్టల రాంబాబు, గట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# స్ట్రక్చర్ మీటింగుల ఒప్పందాలను అమలు చేయాలి

**భూపాలపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త**



గత స్ట్రక్చర్ మీటింగ్లో జరిగిన ఒప్పందాల కు సర్కులర్ జారీ చేసి సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోనికేటీకే 1 గని ఫస్ట్ షిఫ్ట్ లో ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ సదయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కు మార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో సింగరేణి యాజమాన్యంతో మూడుసార్లు స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని అందులో ఒప్పుకున్న సమస్యలను యాజమాన్యం పరిష్కరించలేదని అందుకనే సీఎండి తో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ ను బహిష్కరించడం జరిగిందన్నారు. గతంలో ఒప్పుకున్న ఏ హామీకి సర్క్యులర్ జారీ చేయలేదని, కార్మిక సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. కార్మికులకు రావలసిన వాస్తవ లాభాలు ప్రకటించి వెంటనే మెరుగైన లాభాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం నిరక్ష్య వైఖరిని మానుకొని తక్షణమే స్ట్రక్చర్ మీటింగ్లో ఒప్పుకున్న సమస్యలను పరిష్కార దిశగా చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో సమ్మె కైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా రాజ్‌కుమార్ హెచ్చరించారు. అనంతరం జరిగే పరిణామాలకు యాజమాన్యం బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గంగసరపు శ్రీనివాస్, పిట్ సెక్రటరీ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటిలో ఘనంగా ఇంజనీర్స్‌డే వేడుకలు

**-డిఈ ఉపేందర్‌ను**

**సన్మానించిన కమిషనర్**

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్15,ప్రభాతవార్త: భారతదేశ ప్రముఖ ఇంజనీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని మున్సిపాలిటి కార్యాయంలో ఇంజనీర్స్‌డే ను ఘనంగా నిర్వహించారు. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు మున్సిపల్ డిఈ ఉపేందర్‌తో పాటు ఇంజనీర్



అధికారులను, టెక్నికల్ సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య ఏఈగా ఉద్యోగంలో చేరి ఇండియన్ ఇరిగేషన్ కమిషన్‌లో విదులు నిర్వహించారు. ప్రపంచంలో మొట్టమొదటగా జలాశయాలకు ఆటోమేటిక్‌గా వరద గేట్లు తెరిచే విధానాన్ని ఆవిష్కరించారన్నారు. దేశంలోనే అనేక పెద్దపెద్ద రిజర్వాయర్‌లను నిర్మించారని, హైద్రాబాద్‌లో భూగర్భజలాలకు రూపకల్పన చేసి పటిష్ట మురుగునీటి వ్యవస్థకు ప్రణాళిక రూపొందించారన్నారు. వారిని స్పూర్తిగా తీసుకొని నేటి ఇంజనీర్‌లు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, టిపిఒ సాయిరాం, ఏఈ కుమార్, నవీన్, రఘు, క్రాంతి, వార్డు ఆఫీసర్లు, మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రియునితో కలసి భర్తపై హత్యాయత్నం

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్15,ప్రభాతవార్త:



ప్రియునితో కలసి భర్తపై హత్యాయత్నం చేసిన సంఘటన సోమవారం మానుకోట జిల్లాలో చోటుచేసుకుంది. సెకండ్ ఎస్సై రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గడ్డిగూడెంకు చెందిన మేడే ప్రసాద్ భార్య పాల్వంచకు చెందిన వ్యక్తి అనిల్‌తో అక్రమ సంబంధం ఏర్పర్చుకొని ప్రసాద్‌ను అడ్డు తొలగించుకోవాలని ఆదివారం రాత్రి హత్యచేసేందుకు కుట్ర పన్నారు. ఈ క్రమంలో ప్రసాద్‌పై కత్తితో దాడి చేయడంతో ప్రాణభయంతో అరవగా చుట్టుప్రక్కల వారు వచ్చి ప్రియుడు అనిల్‌ను పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. బాధితుని తండ్రి మేడే పాపయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రవికిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అనంతారం, బొడగుట్టతండా, ఏటిగడ్డ తండాలో ఎక్సైజ్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్ మహబూబాబాద్, హైద్రాబాద్ ఎస్‌టిఎఫ్ టీంలు సంయుక్తంగా సోమవారం సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఈ దాడుల్లో నలుగురిపై కేసు నమోదు నలుగురిని తహశీల్దారు ఎదుట బైండోవర్ చేసి 22లీటర్ల సారాయి స్వాదీనం చేసుకొని 800లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సీఐ నాగేశ్వరరావు, నాగయ్య, నీరజ, ఎన్‌టిఎఫ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సైలు చంద్రశేఖర్, అశోక్, కిరీటి, మధు, శివదాస్, కానిస్టేబుళ్లు రాజు, వెంకటరమణ, శ్రీను, ఇబ్రహిం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల ముందస్తు అరెస్ట్

గార్ల,సెప్టెంబర్15,ప్రభాతవార్త:




నేడు హన్మకొండలోని మంత్రి కొండా సురేఖ ఇంటి ఎదుట తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న గార్ల అంగన్వాడి టీచర్లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అంగన్వాడీలకు రూ.18వేల వేతనం, పిఎఫ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన అంగన్వాడి టీచర్లను సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ కలసి పరామర్శించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో యూనియన్ మండల అధ్యక్షురాలు టి.పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నీలాదేవి, నాయకురాళ్లు సుజాత, కృష్ణకుమారి, రుక్కమ్మ, అరుణ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట ముగింపు సభను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్15,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో విఆర్ఎన్ గార్డెన్‌లో ఈ నెల 17న నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు సభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను, అమరుల త్యాగాలను బిజెపి వక్రీకరిస్తుందని విమర్శించారు. వాస్తవ చరిత్రను ప్రజలకు వివరిస్తూ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ముగింపు సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని ఆయా మండలాల పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 17నుండి సేవా కార్యక్రమాలు

బయ్యారం,సెప్టెంబర్15,ప్రభాతవార్త:



భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2 వరకు 15రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా అధికార ప్రతినిధి భూక్య శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండలపార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15రోజుల పాటు రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, కుల వృత్తుల వారిని సన్మానించడం, ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు నిర్దేశించారు. ఈ సమావేశంలో ఉకే రామ్మూర్తి, మంగమ్మ, రామారావు, వీరబాబు, శ్రీను, రమేష్, శ్రీనివాస్, లక్ష్మీపతి, వినోద్, ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

**-రైతులందరికి యూరియా అందుతుంది**

చిన్నగూడూరు,సెప్టెంబర్15,ప్రభాతవార్త: రైతులు యూరియా గురించి ఎటువంటి ఆందోళన చెందవద్దని మండల అభివృద్ధి అధికారి యాకయ్య, తహశీల్దారు సంపత్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఏవో భాస్కర్‌లు అన్నారు. సోమవారం మండలంలోని జయ్యారం గ్రామంలో యూరియా పంపిణీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి రైతుకు యూరియా అందే విధంగా కృషిచేస్తున్నామన్నారు. మండలంలో జయ్యారం, ఉగ్గంపల్లి గ్రామాల్లో యూరియా పంపిణీ చేస్తున్నామని ప్రతి ఒక్క రైతుకు యూరియా అందుతుందన్నారు. రైతులు అవసరం మేరకే యూరియా తీసుకెళ్లాలని సూచించారు. రైతులు సంయమనం పాటించి అధికారులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కెజిబివిలో డిఈవో ఆకస్మిక తనిఖీలు

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్15,ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలోని ధర్మన్నకాలనీలో ఉన్న కెజిబివి పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణమూర్తి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న రిపేర్ వర్క్స్, వంటగది, స్టోర్ గది, తరగతి గదులను, స్పోర్ట్స్ రూంను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. నూతన మెనూను తప్పనిసరిగా పాటించాలన్నారు. విద్యార్థులను సిపిటి పరీక్షల కోసం సంసిద్ధం చేయించి రాయించాల్సిందిగా తెలిపారు. డిఈవో వెంట జిసిడివో విజయకుమారి, డిఎస్‌వో అప్పారావు, ఎస్.వో భవాని ఉన్నారు.

## పెద్దచెరువు ఆనకట్టకు నిధులు మంజూరు చేయాలి

**-ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వినతి**

చిన్నగూడురు,సెప్టెంబర్15,ప్రభాతవార్త:



మండలంలోని పెద్దచెరువు ఆనకట్టకు నిధులు మంజూరు చేయాలని దోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డిలు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను కోరారు. సోమవారం డిప్యూటి స్పీకర్, దోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే మురళినాయక్‌కు సంబంధిత వినతిపత్రం అందజేశారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా వి.ఎస్ లక్ష్మీపురం(కేవులతండా) వద్ద ఆనకట్ట తెగిపోవడంతో పెద్దచెరువుకు నష్టం వాటిల్లిందని దీంతో చిన్నగూడూరు మండలంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులకు రూ.2కోట్లతో రీ ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలసి పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.

## మండలస్థాయి క్రీడాపోటీలు

గార్ల,సెప్టెంబర్15,ప్రభాతవార్త: 69వ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆరు నుండి పదొవ తరగతి వరకు చదివే బాలబాలికలకు మండలస్థాయి క్రీడా పోటీలను సోమవారం మండల అభివృద్ధి అధికారి మంగమ్మ, తహశీల్దారు శారద, ఎంఈవో వీరభద్రం, ప్రభుత్వ డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్, ఎస్సై రియాజ్‌పాషాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రు సెంటర్ కూడలి నుండి హైస్కూల్ వరకు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఆయా పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చదువు పట్ల విద్యార్థులు అసక్తి చూపాలి

### డి ఇ ఓ దక్షిణామూర్తి

*మహబూబాబాద్ రూరల్ ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దక్షి ణామూర్తి ధర్మన్న కాలనీ లోకె జి బి వి ని ఆకస్మికంగా తనిఖీ చేసారు..పాఠశాలలో



జరుగుతున్న రిపేర్ వర్క్స్, వంటగది, స్టోర్ రూమ్, తరగతి గదులు స్పోర్ట్స్ రూమ్ తదితర అంశాలను పరిశీలించడంతోపాటు పదోతరగతి విద్యార్థులతో బోధన అభ్యసన అంశాలపై మాట్లాడడం జరిగింది.కె జి బీవీ లో కొత్త మెనూ తప్పనిసరిగా పాటించవలసిందిగా మరియు పరీక్షల కోసం విద్యార్థులను సంసిద్ధం చెయ్యాలని తెలియజేసినారు. విజయకుమారి అప్పారావు మరియు భవాని ఉన్నారు

## వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో వినతి

*ఇనుగుర్తి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన పెన్షన్ పెంచడం లేదని రాష్ట్ర అధికారంలోకి రాకమునుపే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల



ఇచ్చే 2000 పెన్షన్ ను 4000 చేస్తామని వికలాంగుల పెన్షన్ 6000 పెంచుతామని చెప్పి నమ్మ పలికి ప్రజలతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి వీరిని మరిచిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం తాసిల్దార్ తరంగిణికి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ చెడుపాక లక్ష ్మయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ శ్రీలత, సరిత,మల్లయ్య,సోమయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## భూగర్భ జలాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

*ఇనుగుర్తి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

ప్రతి నీటి బొట్టును ఇంకించి భూగర్భ జలాలను పెంచాలని లక్ష ్యంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్యచరణ రూపొందించడం శుభ పరిణామమని దీనికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో నిధులను కేటాయించి భూగర్భ జలాల శాతాన్ని పెంచడం హర్షనీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరేలల్లి సతీష్ అన్నారు మండలంలోని లక్షీ ్మపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి తో కలిసి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహాలతో పాటు రహదారుల పక్కన పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించిందని అందులో భాగంగానే ఈరోజు లక్షీ ్మపురంలో ప్రారంభించామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కొట్టం రామ్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కదిరె జగన్,కాంగ్రెస్ జిల్లా నాయకులు కాలేరు శివాజీ, పంచాయతీ కార్యదర్శి నరేష్, పూడేటి చంద్రయ్య,బూక్య లాలు,మల్లయ్య,వెంకటరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు



## రైతంగ సాయుధ పోరాటమే స్ఫూర్తిదాయకం

*నెల్లికుదురు,సెప్టెంబర్ 15,ప్రభాత వా*

త్తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే అందరికి స్ఫూర్తిదాయకమని,వారి అమరత్వంతో కమ్యూనిస్టులుగా పేదలకు భూములు పంచామని సిపిఐ మండల కార్యదర్శి బైస స్వామి అన్నారు. సోమవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని



మండలంలోని మునిగలవీడులో బైస కట్టమల్లు,బ్రాహ్మణ కొత్త పల్లిలో కొండపల్లి గోపాల్ రావు,నైనాలలో చిర్ర లింగయ్య,చట్ల యాకయ్య, దండేపల్లి వెంకయ్య ల స్మారక స్తూపాల వద్ద ఎర్ర పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం స్వామి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం వెట్టిచాకిరి నైజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి వేలాదిమంది అమరులయ్యారని వారి త్యాగాల స్ఫూర్తితోనే ఉద్యమిస్తున్నామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శులు తూటి వెంకట్ రెడ్డి,చిర్ర సత్యనారాయణ, బ్రాహ్మణ కొత్తపల్లి శాఖ కార్యదర్శి వర్రే వెంకన్న, నాయకులు షేక్ సలీం,ఉప్పర బోయిన లక్ష ్మణ్,జనార్ధనా చారి,షేక్ దస్తగిరి,గార అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : ఎంఈఓ

*నర్సింహులపేట సెప్టెంబర్15 ప్రభాతవార్త*

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యతమైన విద్య పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడం



జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు అన్నారు. సోమవారం మండలంలోని ఎంపీపీ ఎస్ బంగారు తొండ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టై బెల్ట్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం విద్యార్థులకు స్థానిక హెడ్మాస్టర్ సందీప్ తన మిత్రుల సహకారంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం విద్యార్థులకు టై బెల్ట్ ఐడి ఫ్యాట్స్ వాటర్ బాటిల్ ప్లేట్ పెన్ను అందించారు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కోసం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతలు ఈ విధంగా ప్రోత్సహించడం చాలా అభినందనీయమని వారిని కొనియాడారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి ఎస్ జనరల్ సెక్రెటరీ కొండ సంజీవ సి ఆర్ పి శేష్ కుమార్ ఉపాధ్యాయురాలు స్వప్న పాల్గొన్నారు.

## హామీలు అమలులో ప్రభుత్వం విఫలం

*నర్సింహులపేట సెప్టెంబర్15 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వీహెచ్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల నారాయణ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మందుల పరశురాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో అధికారం చేపట్టిన అనంతరం వృద్ధులకు వితంతువులకు చేత పెన్షన్దారులకు 2000 నుండి 4000 రూపాయలు వికలాంగులకు 4000 నుండి 6000 రూపాయలు పెన్షన్ పెంచుతామని చెప్పి ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారం చేపట్టి 22 నెలలు గడిచినప్పటికీ ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించాలన్నారు ఇచ్చిన హామీని అమలు చేయాలని నిరసిస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తాసిల్దార్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా రెండు నెలల నుండి రాష్ట్రంలో పెన్షన్ల పై పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నప్పటికీ ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం సరికాదన్నారు ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచాలని లేనిపక్షంలో సమస్యల పరిష్కార సాధన కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా సెక్రెటరీ కొమర ఉపేందర్ ఏర్పుల చంద్రయ్య బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఘనంగా ఇంజనీర్స్డే..

*నర్మెట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*



మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నర్మెట మండలంలో ఇంజనీర్స్ డే ని ఘనంగా నిర్వహించారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో ఓ అండ్ ఎం వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచి ఘనంగా నివాళులర్పించారు. ఇంజనీరింగ్ రంగంలో విద్యుత్ వ్యవస్థ కీలకమైనదని, నిత్యం నూతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ మెలుకువలు పాటిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఏఈ పాము సుధాకర్, సబ్ ఇంజనీర్ మన్నే రాజులను సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జన్యుస్వామి, భూక్య బాలు, లైన్‌మెన్లు వెంకటయ్య, కిష్టయ్య, అసిస్టెంట్ లైన్‌మెన్లు ఎం.రాజేందర్, ధరావత్ సురేష్, హేమంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పెంపుకై తహసిల్దార్‌కు వినతి..

*తరిగొప్పుల, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌పెంపు చెల్లింపుపై వికలాంగ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చాల వంశీ అధ్యక్షతన స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మార్వో మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వృద్ధులకు, వితంతువులకు, చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ఇప్పటికీ 22నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంచకపోవడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా ఇచ్చినహామీ ప్రకారం పెన్షన్లు పెంపుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెర్గోజు సుధాకర్, సుంకరీ ఐలయ్య, మల్లయ్య, మామిడాల వెంకటయ్య, యాదయ్య, రోషమ్మ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# యూరియాపై చౌకబారు రాజకీయాలు

**బిజెపిది సవతితల్లి ప్రేమ...బిఆర్ఎస్‌ది స్వార్థపు పోకడ**

**ప్రజా ప్రభుత్వాన్ని పనిగట్టుకొని బదనాం చేస్తున్నారు**

**యూరియా తీసుకొని కూడా క్యూలైన్‌లో మాజీ మంత్రి**

**మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్**

*గూడూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

యూరియాపై రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్‌లు చౌకబారు రాజకీయాలు చేస్తున్నాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని పనిగట్టుకొని బదనాం చేస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ విమర్శించారు. మండలంలోని గోవిందాపురం గ్రామంలోని కాంగ్రెస్ జిల్లా నాయకుడు రమేష్‌చందర్‌రెడ్డి నివాసగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ సవతితల్లి ప్రేమ కారణంగానే రాష్ట్రానికి సరిపడ యూరియా కేటాయింపు జరగడంలేదన్నారు. మరోవైపు బిఆర్ఎస్‌పార్టీ రాజకీయ స్వార్థంతో యూరియా విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించి అబద్రతాభావానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఎలాంటి యూరియా కొరత రాకుండా నిత్యం రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు వ్యవసాయశాఖ మంత్రి కేంద్రంతో టచ్‌లో ఉంటూ యూరియా తెప్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటు పాకిస్తాన్, అటు చైనాతో సత్సంబంధాలు కొనసాగించకుండా ఉండడం వల్ల, రష్యా, ఉక్రేయిన్ యుద్ధం కారణంగా అక్కడ యూరియా ఉత్పత్తి ఆగిపోవడం వల్ల, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఆరుమాసాలుగా మూతపడి ఉండడం వంటి సమస్యలన్నీ కూడా మనకు మూలిగే నక్కపై తాటిపండు చందంగా మారిందని, దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వం యూరియా సర్దుబాటులో కొంత ఇబ్బంది పడాల్సి వస్తున్నదని అన్నారు. మనకున్న డిమాండ్‌లో కేంద్ర ప్రభుత్వం కేవలం 50 శాతం మాత్రమే యూరియా కోటా కేటాయిస్తున్నదన్నారు. మహబూబాబాద్ జిల్లాకు రైతులకు సరిపడ యూరియా కావాలంటే 41వేల మెట్రిక్‌టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటి వరకు 26వేల మెట్రిక్‌టన్నుల యూరియా మాత్రమే పంపిణి జరిగిందన్నారు. జిల్లాలో గూడూరు, కేసముద్రం మండలాలు ఎక్కువశాతం ఎజెన్సీ ప్రాంతాలుగా ఉండడం వల్ల పట్టా భూములు కలిగి ఉన్న రైతుల సంఖ్య తక్కువగా ఉండడం, ఎలాంటి అధికారిక పత్రాలు లేకుండా సాగు చేసుకునే భూములు ఎక్కువగా ఉండడం వల్ల డిమాండ్-సప్లయ్ మధ్య వ్యత్యాసం ఏర్పడుతున్నదన్నారు. పైగా మన ప్రాంతంలో యూరియా ఎక్కువగా అవసరమొచ్చే మక్కజొన్న, వరి పంటల సాగు ఎక్కువగా ఉందని, అందువల్ల ఇక్కడ యూరియాకు ఎక్కువ డిమాండ్ ఉందని అన్నారు. అయినా ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారం వల్ల ముందుముందు యూరియా దొరకదేమోనన్న అపోహతో రైతులు తమ ప్రస్తుత అవసరానికి మించి యూరియా ఖరీదు చేసి నిల్వ చేసుకుంటున్నారని అన్నారు. మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ తనకున్న ఐదకారల కోసం ముందుగానే పది బస్తాల యూరియా తీసుకొని తనకు యూరియానే రాలేదన్నట్టుగా మళ్లీ క్యూలైన్‌లో నిలబడడం చౌకబారు రాజకీయం కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు భరోసా కల్పించాల్సిన స్థాయిలో ఉన్న ఓ మాజీ మంత్రి ఇలా వ్యవహరించడం వారి మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. యూరియా విశయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, యూరియాకు కొరత ఉండదని, ప్రతి నిత్యం యూరియా దిగుమతి చేస్తామని అన్నారు. యూరియా సక్రమ పంపిణికి తీసుకోవాల్సిన చర్యల గురించి జిల్లాలోని వ్యవసాయాధికారులతో కూడా సమీక్షించడం జరిగిందని, ఇప్పటి వరకు పిఎసిఎస్‌ల ద్వారా ఎంతమంది రైతులకు ఏమేరకు యూరియా పంపిణి జరిగిందన్న వివరాలను తయారు చేసి యూరియా అవసరం లేని వారిని పక్కకు పెట్టి అవసరం ఉన్న రైతులకు యూరియా పంపిణి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఇప్పటివరకు యూరియా పంపిణిలో భాగస్వాములవుతున్న అధికారులందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, బుడిగె సతీష్, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, చంటి స్వామి, నరేష్‌రెడ్డి, సతీష్‌రావు, బాలాజి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా చైతన్యంలో కళాకారుల పాత్ర ప్రశంసనీయం

**చైతన్య గీతం సిడి ఆవిష్కరణ సభో మాజీ ఎంపిపి**

*గూడూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య పరచడంలో కళాకారులు పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమైనదని, ప్రధానంగా చెడు వ్యసనాల నుండి యువతను దూరం చేసేందుకు తమ వంతు కృషి చేయడం అభినందనీయమని మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. గూడూరుకు చెందిన సీనియర్ కళాకారుడు, జానపద లెజెండ్ అవార్డు గ్రహీత నల్లతీగల శ్రీనివాస్ డ్రగ్స్ మహమ్మారి వల్ల కలుగుతున్న నష్టాలను వివరిస్తూ రూపొందించిన చైతన్యగీతానికి సంబంధించిన సిడి ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కాళ్లు పనిచేయక నడవలేని నిస్సహాయ స్థితిలో కూడా తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి నిరుపేద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా తమ బంగారు భవిశ్యత్తును తీర్చుదిద్దుకోవాలని సూచించారు. స్థానిక సీనియర్ జర్నలిస్ట్, కళాకారుడు ముక్తవరం సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కళాకారుల పాత్ర అమోఘమైనదన్నారు. ఆనాడు కాళ్లకు గజ్జెకట్టి, డప్పు చేతపట్టి ఉద్యమించిన కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. జానపద కళాకారుడిగా శ్రీనివాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సిడి ఆవిష్కరణ సభలో సినీ గేయకవి, జానపద గాయకులు తెల్లం మురళీమధు, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, సత్రం సరితలు తమ పాటలతో ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా కళాకారుడు శ్రీనివాస్‌ను సన్మానపత్రం, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కన్నబోయిన వెంకన్న, చింతరాంమూర్తి, రుద్రారపు విల్సన్, రేగ వజ్జయ్య, బురగాని యాకాంబ్రం, బట్టు సురేందర్, బోడ టంగు, కోరం భాగ్యలక్ష్మి, జమాండ్ల శేఖర్, హరి తదితరులు పాల్గొన్నారు.



## చేయూత పెన్షన్ల మొత్తం పెంచాలి

*గూడూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

ప్రభుత్వం చేయూత పతకం ద్వారా అందిస్తున్న పెన్షన్ల మొత్తాన్ని వెంటనే పెంచాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ నాయకులు పాశం సాంబయ్య, రుద్ర తిరుపతిలు విజ్ఞప్తి చేసారు. ఈమ ఆందోళన కార్యక్రమాలలో భాగంగా సోమవారం స్థానిక తహసిల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ నాగభవానికి వినతిపత్రం అందజేసారు. చేయూత పతకం కింద వికలాంగులకు అందిస్తున్న పెన్సన్‌ను రూ.6వేలకు, వృద్దులు, వితంతువులు, నేత, గీత, బీడి కార్మికులు, ఒంటరి మహిళలకు ఇస్తున్న పెన్షన్‌ను రూ.4వేలకు పెంచాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 మాసాలు కావస్తున్నా పెన్షన్ దారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బుడిగె శ్రీరాములు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






## లక్ష్మీనారాయణస్వామి గుడిలో శ్రీకృష్ణజయంతి

*గూడూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో సోమవారం



వైష్ణవసాంప్రదాయ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణభగవానుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేసి డోలోత్సవ వేడుక నిర్వహించారు. ఈ వేడుక భక్తులకు కనువిందు చేసింది. కన్నన్ తిరునక్షత్రం ఆధారంగా శ్రీకృష్ణజయంతి నిర్వహించడం జరిగిందని, దీని కొనసాగింపులో మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఉట్లు కొట్టే వేడుక కూడా నిర్వహిస్తారని ఆలయ అర్చకులు వేణుగోపాలస్వామి తెలిపారు. ఈ కృష్ణజయంతి వేడుకలో లక్ష్మీనారాయణస్వామి సేవాసమితి ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలనుపరామర్శించిన ఎమ్మెల్యే

*గూడూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

యూరియా కూపన్ల కోసమని ద్విచక్రవాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన మండలంలోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన బానోతు లాల్య, దారావత్ వీరన్నల కుటుంబాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ పరామర్శించారు. వారి



చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఎమ్మెల్యేను చూపి భోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అక్కున చేర్చుకొని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో రైతులు మృతి చెందడం అత్యంత విశాదకరమైన దురదృష్టకర సంఘటన అని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ పరంగా వారి కుటుంబాలను ఆదుకోవడం జరుగుతు ందన్నారు. ఈ అంశాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడుతానన్నారు. యూరియా కొరకు రైతులెవరూ ఆందోళన చెందవద్దని, ఇలాంటి ప్రమాదాలకు గురి కావద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సక్రమ నిర్వహణకు శిక్షణ

*గూడూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

అంగన్వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించేందుకు ఇస్తున్న శిక్షణ అంగన్వాడీ టీచర్లకు ఎంతగానో దోహదపడుతుందని ఐసిడిఎస్ గూడూరు ప్రాజెక్టు సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ అన్నారు. ప్రాజెక్టు పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లకు మండలంలోని భూపతిపేట రైతువేదికలో మూడు రోజులపాటు పోషణ్ బి పడాయి బి పై నిర్వహించనున్న శిక్షణా శిబిరాన్ని సోమవారం సిడిపిఓ ప్రారంభించి మాట్లాడారు. అంగన్వాడీ లబ్దిదారులుగా ఉన్న పిల్లలకు విద్య, పోషణ అంశాలలో తీసకోవాల్సిన చర్యల గురించి వివరించడం జరుగుతుందన్నారు. అందుబాటులో ఉన్న వనరుల ద్వారా పిల్లలకు విజ్ఞానాన్ని అందించే అంశాలను కూడా వివరించడం జరుగుతుందన్నారు. మొదిటి రోజు కార్యక్రమంలో ప్రాజెక్టు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



# దేశ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ప్రత్యేకం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**



**వరంగల్ బ్యూరో, 15 సెప్టెంబర్, ప్రభాత వార్త**

దేశ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ప్రత్యేకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఇంజనీరింగ్ డే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల కృషి ఎనలేనిదన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని, ఆశయాలను, చేసిన సేవలను, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. విశ్వేశ్వరయ్య సేవలను ఇంజనీరింగ్ అధికారులు ఆదర్శంగా తీసుకొని జిల్లా అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మోక్షగుండం జయంతి సందర్భంగా విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు హాల్లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించి రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు, టిజిఓ స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి ఇజ్జగిరి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాకు ఉత్తమ సేవలందించిన రిటైర్డ్ ఇంజనీర్లను సన్మానించారు.

## జిల్లా ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని జనరల్ మెల్, ఫిమెల్ వార్డులను, పిల్లల వార్డులను తనిఖీ చేసి పేషంట్లతో మాట్లాడి వైద్య సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబందించిన మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆసుపత్రి ఆర్.ఎం జగదీశ్వర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యులు ఉన్నారు.



## గెలిచింది దోర్నకల్.. ఉండేది సూర్యాపేట

**-దోర్నకల్ రైతుల బాధలు నీకెలా తెలుస్తాయి**

**-పెద్దతండాలో నాకు,**

**నా కుంటుంబానికి 22ఏకారాలు ఉంది**

**-కళ్లు లేని కబోదిలా కాకుండా కళ్లు తెరిచి చూడు**

**-దోర్నకల్ ఎమ్మెల్యేపై భగ్గుమన్న మాజీమంత్రి సత్యవతి**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



దోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ తీవ్రస్థాయిలో విరుచకపడ్డారు. సోమవారం హైద్రాబాద్ నుండి ఆమె మాట్లాడుతూ కళ్లు లేని కబోదిలా మాట్లాడొద్దని పెద్దతండలో వ్యవసాయం మేము చేయకపోతే నువ్వు చేశావా అని ధ్వజమెత్తారు. సూర్యాపేటలో ఉండే నీకు దోర్నకల్ రైతులు కష్టాలు ఎలా తెలుస్తాయని విమర్శించారు. పెద్దతండాలో నాకు, నా కుటుంబానికి కలిపి 22ఏకరాల భూమి ఉందని క్యూలైన్లో నిల్చొంటే మీరిచ్చింది కేవలం 10బస్తాల యూరియా మాత్రమే అన్నారు. నా చరిత్రలో ప్రజలకు సేవ చేయడమే గాని స్వలాభం కోసం ఎన్నడు పనిచేయలేదన్నారు. సమస్య వచ్చిన ప్రతిసారి వీడియో రిలీజ్ చేస్తావ్ అది పక్కన పెట్టి దోర్నకల్ నియోజకవర్గంలో తిరిగి సమస్యలు పరిష్కరించాలన్నారు. మాపై అసత్య ఆరోపణలు చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. అదేవిధంగా జిల్లాలో రైతులకు యూరియా పంపిణీ కోసం జిల్లా కలెక్టర్, ఎస్పి పడుతున్న శ్రమ అభినందనీయం అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు రైతులకు సకాలంలో యూరియా అందించాలని చురకలు అంటించారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లా ప్రజావాణిలో 70 దరఖాస్తుల స్వీకరణ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని 70 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని సంబంధిత శాఖాధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తు పరిష్కార స్వభావాన్ని పిర్యాదుదారునికి తెలియ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు

## దిక్సూచితో విద్య.. ఆరోగ్యం...

**- ప్రతీ విద్యార్థికి హెల్త్‌కార్డు**

**- సమగ్రాభివృద్ధితోపాటు సమగ్ర ఆరోగ్యపరిరక్షణ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉంటేనే చదువుమీద శ్రద్ధపెట్టడానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. దిక్సూచి కార్యచరణలో భాగంగా జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై ప్రతీవిద్యార్థికి వారి హెల్త్ ప్రొఫైల్ కార్డు అందజేసే కార్యక్రమాన్ని స్టేషన్‌ఘనపూర్ కేజీబీవీ నుండి సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దిక్సూచిలో భాగంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించి వారి ఉన్నతమైన విద్యకు బాటలు వేసేందుకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 8అంశాలతో రూపొందించిన దిక్సూచి కార్యాచరణలో భాగంగా సోమవారం అన్ని సంక్షేమహాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను ప్రారంభించి ప్రతీవిద్యార్థి ఆరోగ్యానికి సంబందించిన పూర్తి వివరాలను హెల్త్ ప్రొఫైల్ కార్డులో నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 39వివిధ సంక్షేమ పాఠశాలల్లో ఉన్న 14993మంది విద్యార్థులకు ఈ కార్డును అందజేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చదువుమీద దృష్టి పెట్టాలంటే విద్యార్థులు ముందుగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. వారి ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి అంశాన్ని పరీక్షించాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలు, నిజాయితీ, ప్రసంగాలు,డబ్బు వినియోగం, పొదుపు, వ్యాయామం, క్రీడలు, ఆరోగ్య సంరక్షణ, కళలు, డిజిటల్ అక్షరస్యత మొదలగు అంశాలలో ప్రతీ రోజూ 30 నిముషాలు కేటాయించి ప్రత్యేకంగా దిక్సూచి అనే పిరియడ్ జరుగుతుందని, ఇందులో భాగంగా విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకై ఈ పరీక్షలు నిర్వహిస్తున్నమన్నారు. అకాడమిక్ పుస్తకాలతో పాటు దిక్సూచిలో పొందుపరిచిన వివిధ అంశాల మీద విద్యార్థులు అవగాహన పెంచుకుంటే ప్రతీరోజూ ఏదో ఒకచోట విద్యార్థులు ఎలా వ్యవహరించాలనే పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారి కె.మల్లిఖార్జున రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

**-పోషకాహార ప్రాధాన్యత తెలియజేసేలా రూపకల్పన చేయాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-17నుండి అక్టోబర్ 16వరకు పోషణ మాసోత్సవాలు**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

పోషణ మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలపై మహిళా సంక్షేమ శాఖ, వైద్య, విద్యా, డిఆర్డీఓ, మెప్మా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 17వ తేది నుండి వచ్చేనెల 16వ తేది వరకు ప్రతి రోజు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై షెడ్యూల్ తయారు చేయాలని సూచించారు. చిన్నారులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు పోషణపై అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పోషకాహారంపై విస్తృత ప్రచారం చేయాలని, ప్రతి ఒక్కరికి పోషకాహార ప్రాధాన్యత తెలియజేసేలా కార్యాచరణ రూపకల్పన చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్య శిబిరాలు నిర్వహణ ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయాలని సూచించారు. కిషోర బాలికలు వయస్సుకు సరిపోను ఎత్తు, బరువులను పరిశీలించి పోషకాలు ఆహార అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వయోవృద్ధులు ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో కథలు, బొమ్మలు ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆరోగ్య కరమైన జీవన శైలిని అలవర్చుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోషణ మాసోత్సవాల విజయవంతం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, డిఆర్డిఓ బాలకృష్ణ, మెప్మా పిడి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించాలి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే**

**గండ్ర సత్యనారాయణ రావు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఈ నెల 21 నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు, దసరా ఉత్సవాల ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల సాంప్రదాయ, సంస్కృతికి ప్రతీక అని, పూల పండుగ అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9 రోజులు జరుగనున్న నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలు తయారు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, బతుకమ్మలు ఆడిన తదుపరి చెరువుల్లో నిమజ్జనం చేస్తారు కాబట్టి గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ ఘాట్లు గుర్తించి విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు



చేయాలని ఆదేశించారు. రహదారులు, వీధి లైటింగ్, తాగునీరు, పరిశుభ్రత, భద్రతా చర్యలు, వైద్య సేవలు వంటి అన్ని సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ వేడుకల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోని ముఖ్యమైన కూడళ్లను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధిలైట్లు వెలిగేలా చూడాలని తెలిపారు. దసరా ఉత్సవాల ముగింపు రోజైన అక్టోబర్ 2న జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేడ్కర్ క్రీడా మైదానంలో జరిగే వేడుకలకు సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత నిర్వహించాలని డిపిఆర్వో ను ఆదేశించారు. అలాగే విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుధ్యం, భద్రత, ఆరోగ్య కేంద్రాలు, అగ్నిమాపక, ట్రాఫిక్ నియంత్రణ, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలు దసరా ఉత్సవాలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని సూచించారు. అక్టోబర్ 2వ తేదీన దసరా ముగింపు వేడుకలకు డా బిఆర్ అంబేడ్కర్ మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, వీక్షి ంచేందుకు వచ్చే ప్రజలకు కుర్చీలు ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని పంచేలా విజయవంతంగా నిర్వహించడమే మనందరి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మ నిమజ్జన ప్రాంతాలను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సింగరేణి ఎస్ఓటు జిఎం కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు పూర్తిగా అందని యూరియా..!

**-రైతుకు ఒక్కో బస్తా చొప్పున పంపిణీ...**

**-రైతులందరికీ అందేలా ఏర్పాటు చేస్తాం...**

**-వ్యవసాయ శాఖ అధికారిణీ సుప్రజ్యోతి**

కాళేశ్వరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మండల వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. యూరియా పంపిణీ చేస్తున్నారన్న సమాచారంతో గ్రామ రైతులు భారీగా రైతు వేదిక వద్దకు ఆధార్, పాస్ బుక్‌తో వెళ్లారు. ఒక్కో రైతుకు రసీదు ద్వారా ఒక యూరియా బస్తా పంపిణీ చేశారు. కాళేశ్వరం గ్రామానికి 333 యూరియా బస్తాలు రావడంతో కొంతమంది రైతులకు యూరియా దొరకక పోవడంతో నిరాశతో వెనుదిరిగి వెళ్ళిపోయారు. ఇదే విషయమై మండల వ్యవసాయ శాఖ అధికారిణీ సుప్రజ్యోతిని వివరణ అడగగా ప్రస్తుతానికి 333 యూరియా బస్తాలు వచ్చాయని ముందు వచ్చి క్యూలైన్‌లో ఉన్న రైతులకు టోకెన్ పద్ధతిలో ఒక్కో బస్తా చొప్పున అందివ్వడం జరిగిందని తెలిపారు. రైతులు ఎవరు కూడా నిరాశ చెందవద్దని మరో రెండు రోజుల్లో మరిన్ని యూరియా బస్తాలు తీసుకువచ్చి ప్రతి రైతుకు అందేలా ప్రయత్నం చేస్తామని మండల వ్యవసాయ అధికారిణీ సుప్రజ్యోతి తెలిపారు.

# స్వచ్ఛతలో ఆదర్శంగా నిలవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**-స్వచ్ఛత హీ సేవపై రూపొందించిన**

**గోడ ప్రతుల ఆవిష్కరణ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రతి గ్రామం , ప్రతి పంచాయతి, ప్రతి పట్టణం స్వచ్ఛతలో ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్న స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమాలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూస్వచ్ఛతతో



పల్లెలు మెరవాలని కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని తెలిపారు. స్వచ్ఛోత్సవ్ థీమ్‌తో ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ 15 రోజుల్లో గ్రామాలు, మున్సిపాలిటీలో నిర్వహించాల్సి ఉంటుందని, అందులో ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించడం, వేస్ట్ నుండి ఆర్ట్ క్రియేట్ చేయడం, ఫుడ్ స్ట్రీట్ లను క్లీన్ చేయడం, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఇట్టి మహోన్నత కార్యక్రమంలో అన్ని శాఖలు భాగస్వామ్యంతో వివిధరకాల కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని వివరించారు.జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఇట్టి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పరిశుభ్రతను తమ వ్యక్తిగత, సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, డిఈఓ రాజేందర్, మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఎస్బిఎం జిల్లా కో ఆర్డినేటర్లు భాస్కర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## జీపిఓలు లోకల్ వాళ్లు వద్దు

**-గతంలోనే వారిపై అవినీతి ఆరోపణలు..!**

**-అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు**

మహాముత్తారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



జీపిఓలు లోకల్ వాళ్లు వద్దని, గతంలో వీఆర్ఏగా పనిచేసినటువంటి వ్యక్తులు కొత్తగా వస్తున్నారని, వీళ్ళపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మహాముత్తారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు మాట్లాడుతూ..ఇప్పుడు కొత్తగా వస్తున్నటువంటి జిపిఓలుగా వ్యక్తులు గతంలో ఇదే మండలంలో వీఆర్ఏగా పలు గ్రామాల్లో పెద్ద మొత్తంలో భూప్రక్షాళన సమయంలో రైతుల దగ్గర విపరీతమైనటువంటి లక్షల్లో డబ్బులు వసూలు చేసినటువంటి చరిత్ర వీళ్ళందరికీ ఉందన్నారు. కాబట్టి అప్పటి ప్రభుత్వం వీఆర్ఏలుగా రద్దు చేయడం జరిగిందని తెలిపారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం మళ్లీ వీళ్లను కొత్త పేరు తోటి మళ్ళీ ఇక్కడికె పంపిస్తున్నారని, గతంలో పనిచేసినటువంటి వీఆర్ఏలను ఇప్పుడు కొత్తగా వస్తున్నటువంటి వీళ్లను స్థానిక మండలంకు సంబంధించినటువంటి వ్యక్తులు కాకుండా ఇతర జిల్లాల వ్యక్తులను ఈ మారుమూల ప్రాంతమైనటువంటి మహాముత్తారం మండలంలో 8 క్లస్టర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్లస్టర్స్‌లో ఇతర జిల్లాల వ్యక్తులను నియమించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. స్థానికులు గనుక వస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ మధుసూదన్ హెచ్చరించారు. సోమవారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం కంపల్సరీ అని రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్ పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలందించాలని



ఎవరైనా వెళ్ళిపోయినా, కొత్తగా చేరినచో డాక్టర్లను గాని స్టాఫ్ ను గానీ యాడ్ చేయించుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగునటువంటి ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం మహిళలకు అందించు నటువంటి సేవలకై స్పెషలిస్టులైన డాక్టర్లు తమ సేవలను అందించాలని కోరారు. అల్ట్రా సౌండ్ మిషన్స్ ఉపయోగిస్తున్న హాస్పిటల్స్ విధిగా ఫారం ఎఫ్ ఆన్లైన్ చేయాలని, రిపోర్టులను ఆఫీసులో ప్రతినెల మూడో తేదీ లోపు సబ్మిట్ చేయాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయడం నేరమని అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. సి సెక్షన్ ఆడిట్ ఫార్మ్స్ విధిగా ప్రతి నెల మూడో తేదీ లోపు ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కోరినటువంటి ఆసుపత్రిలలో 50%రాయితీ వైద్య సేవల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు, మేనేజ్మెంట్ సిబ్బంది, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, ఇంచార్జ్ డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పరిశీలన..!

**-పలు రూట్లను పరిశీలించిన పోలీసు అధికారులు**

కాళేశ్వరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై కాటారం డిఎస్పీ సూర్యనారాయణ ఆర్అండ్‌బి ఈఈ, సంబంధిత పోలీసు అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. గోదావరి పుష్కరాల సమయంలో ట్రాఫిక్‌కు సంబంధించిన అన్ని రూట్లను పరిశీలించారు. వారి వెంట కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఫించన్లు పెంచాలని తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

**-తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేత**

కాటారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



వికలాంగులతో పాటు వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు ఫింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో వందలాది వికలాంగుల ఫించన్ దారులతో మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీగా వస్తూ నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంతెన చిరంజీవి మాట్లాడుతూ..వికలాంగుల పెన్షన్ పెంచాలనీ, కొత్త పెన్షన్ మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు గోగు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, ఎమ్మార్పిఎస్ గౌరవ అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య మాదిగ, ఎమ్మార్పిఎస్, వికలాంగ నాయకులు మంతెన రాకేష్, జంగిలి శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు అధైర్యపడోద్దు

దుగ్గొండి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



రైతులు యూరియా కోసం అధైర్య పడోద్దని మండల వ్యవసాయ అధికారి మాధవి అన్నారు. మండలంలోని గిర్నిబావి, దుగ్గొండి మన గ్రోమోర్‌కు యూరియా బస్తాలను సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యూరియా కోసం క్యూ పద్ధతిలో నిలపడి ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. దుగ్గొండి మన గ్రోమోర్‌కు 333 బస్తాలు, గిర్నిబావి మన గ్రోమోర్‌కు 265 బస్తాలు 12 మెట్రిక్ టన్నులు వచ్చాయన్నారు. అనంతరం స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి చొరవతో రైతులను వారించి బస్తాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కుమారస్వామి, పూర్ణ, ఏఈవోలు హనుమంతు, విజయ్‌కుమార్, వైజయంతి, రాజు, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణిలో అధికారుల వివక్షత

చెన్నారావుపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



యూరియా పంపిణిలో వ్యవసాయ అధికారులు రైతుల పట్ల వివక్షత చూపుతున్నా రని మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన దొంగల రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ యూరియా వచ్చిందనే సమాచారంతో చెన్నారావుపేట సొసైటి పరిధిలోని ఉప్పరపల్లి రైతు వేదిక వద్దకు కోనాపురం గ్రామ రైతులు వెళ్లడం జరిగిందన్నారు. సంబంధిత ఏఈవోను యూరియా కావాలని అడిగితే కోనాపురం రైతులకు ఇచ్చేది లేదని పోలీసుల ద్వారా వెళ్ల గొట్టారన్నారు. అదే కోనాపురంలో ఇటీవలే ఎస్ఐ సమక్షంలో అన్ని గ్రామాల రైతులకు యూరియా పంపిణి చేశారన్నారు. అలాంటిది ఉప్పరపల్లిలో ఏఈవో ఇలా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దీనిపై విచారణ చేపించి మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు.

# తప్పని యూరియా తిప్పలు రైతుల రాస్తారోకో

ఖానాపురం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



యూరియా కోసం రైతులు నర్సంపేట మహబూబాబాద్ ప్రధాన రహదారిపై మండల కేంద్రంలో సోమవారం రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకోను నిర్వహించారు. పొలాలు యూరియా వేసే అదును దాటిపోయి పొలాలు మొత్తం ఎర్రబారిపోతున్నా కూడా సమయానికి యూరియా అందక పోవడంతో రైతులు చేసేదేమి లేక రోడ్లు ఎక్కే పరిస్థితి వచ్చిందని రైతులు వాపోతున్నారు. రైతుల రాస్తారోకోకు బిఆర్ఎస్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెల రోజుల నుండి రైతులు యూరియా కోసం ధర్నాలు నిర్వహస్తున్నా కూడా ఏ ఒక్క ప్రజాప్రతినిధి కూడా పట్టించుకోక పోవడం ఏమిటని ప్రశ్నించారు. యూరియాను రైతులకు అందించడంలో విఫలం అయ్యారని వ్యవసాయ శాఖ అధికారిని కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. యూరియా సమయానికి పంటలకు అందించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. రైతులు యూరియా కోసం ప్రాణాలు పోగోట్టుకుంటున్నా కూడా ప్రభుత్వం అంటి అంటనట్లు వ్యవహరిస్తుందని అన్నారు. రైతులకు ఎమైనా జరిగితే దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకోవాలని అన్నారు. యూరియా లేక నష్టం వాటిల్లిన పంటలకు ఎకరాకి యాభై వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని లేని యెడల రైతుల సమక్షంలో భారీ ఎత్తున ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని అన్నారు. రైతుల రాస్తారోకోతో భారీఎత్తున వాహనాలు నిలిచి పోవడంతో ఎస్ఐ రఘుపతి రైతులకు సర్దిచెప్పి ధర్నాను విరమింప చేశారు. అటువైపుగా వెళుతున్న లారీ యూరియాను రైతులు ఆపే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని వారించి వాహనాన్ని పంపించారు. ఏదేమైనా కూడా నాలుగు ఐదు రోజుల్లో రైతులకు యూరియా అందనట్లయితే చేతికి అందివచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది.

## స్థానిక ఎన్నికల్లో మతోన్మాద పాలకులకు గుణపాఠం చెప్పాలి

నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక మతోన్మాద పాలకుల పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలని ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం నర్సంపేట ఓంకార్ భవన్ లో సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో గాని మతం ముసుగులో కొంతమంది రాజకీయ నిరుద్యోగులు ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు చైతన్యంతో ఆలోచించి ప్రజా వ్యతిరేక పాలక పార్టీలకు గుణపాఠం చెప్పాలని కోరినారు. స్థానిక సమస్యలపై గ్రామాల్లో సర్వేలు నిర్వహించి పరిష్కరించే విధంగా పోరాటాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. డివిజన్ లో పార్టీ పూర్వ వైభవానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష ్యంగా ప్రతి డివిజన్ కమిటీ సభ్యుడు ముందుకు కదలి పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, కన్నం వెంకన్న, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్,గటికె జమున, తడుక కౌసల్య, గీసపాక కొమురయ్య, దామ సాంబయ్య, కలకోట్ల యాదగిరి, గాజుల వెంకటయ్య, అల్లి సాహెబ్,కర్నే సాంబయ్య, బత్తిని కుమారస్వామి, బుడిమె సురేందర్, సీతారాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు మొగిలిల ఆదేశానుసారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్స వాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ వరంగల్ డిస్ట్రిక్ట్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అధ్యక్షతన అ ఖిలభారత మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్స వం కాంగ్రెస్ నర్స ంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (నెక్కొండ రోడ్డు )నందు పట్టణ అధ్యక్షురాలు ధోని కీర్తన,పట్టణ బ్లాక్ కమిటీలు మండల కమిటీ జిల్లా కమిటీలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు నారీ శక్తిని స్ఫూర్తిగా తీసుకొని మహిళా శక్తి చాటాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి. తెలంగాణ గర్వం మహిళా సాధికారత రాష్ట్ర భవిష్యత్తుగా ప్రతి ఒక్క అక్క ప్రతి ఒక్క చెల్లి తల్లి జీవితాల్లో వెలుగులు నింపుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయాలని లక్ష ్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ మహిళ పారిశ్రామికవేత్తలుగా రాణించాలన్నారు.

## పోషణ్ అభియాన్‌పై మూడు రోజుల శిక్షణ

నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ అభియాన్ పోషణ్ భీ పఢాఈ భీ ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు మూడు రోజుల శిక్షణ తరగతులను ప్రాజెక్ట్ సీడీపీవో మధురిమ, మెడికల్ ఆఫీసర్ అరుణ్, నర్స ంపేట పట్టణంలోని ఐఎంఏ హాల్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల బాంజీపేట మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్, పల్లె దవాఖానాలో మెడికల్ ఆఫీసర్ శ్రావణ్, హెల్త్ సూపర్ వైజర్ రామలింగయ్య పాల్గొని మాట్లాడుతూ ఐసీడీఎస్ హెల్త్ డిపార్ట్మెంట్ల సమిష్టి కృషితో ఆరోగ్య సమాజాన్ని నిర్మిస్తున్నామని, ఇదే స్ఫూర్తి తో ఇలాంటి కార్యక్రమాలలో తమ వంతు పాత్ర కూడా పోషిస్తామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీడీపీవో మధురిమ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేస్తున్నామని, పోషకాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్య పిల్లలకు సరళ రీతిలో విద్యాబోధన చేయడం కోసం ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని దీనిని అంగన్వాడీ టీచర్లు సద్వినియోగం చేసుకొని పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, మాధవి, వాసంతి,పోషన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అనిత, డివిజన్ కోఆర్డినేటర్ శ్రీలత, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు స్థానిక అంగన్వాడి టీచర్ నల్ల భారతి, ప్రాజెక్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ, బత్తిని శిరీష,కోశాధికారి పల్లెపాటి రాణి, నర్స ంపేట, ఖానాపూర్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దీ. రమాదేవి, జ్యోతి, నాగమణి, మల్లికాంబ, సెక్టార్ లీడర్లు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

నల్లబెల్లి, సెప్టెంబర్, 15 ప్రభాతవార్త



ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు నల్లబెల్లి మండల ఇంచార్జ్ జిల్లా ధర్మయ్య డిమాండ్ చేశారు. సోమవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి, విహెచ్ పి ఎస్, ఆధ్వర్యంలో ముట్టడించారు. అనంతరం తాసిల్దార్ ముప్పుకృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ధర్మయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పిసిసి అధ్యక్షుని హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెల్లి సంబంధాలులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 పెన్షన్ అమలు చేస్తామని మాట ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమని ఆయన దుయ్యబట్టారు వీరికి చేయూతనిస్తామని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినప్పటికీ పెన్షన్ చూసే ఎత్తకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీని నెరవేర్చాలని లేని పక్షంలో దశలవాదిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికిరత్నం విహెచ్పిఎస్ నాయకులు విజయ్ కుమార్ వృద్ధులు వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, నేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

బయ్యారం, సెప్టెంబర్15. ప్రభాతవార్త:



విద్య, వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని నామలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, మ్యూజిక్ గది, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి బోధనాంశాలపై వారి సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం సెలబస్ పూర్తిచేసి పాఠ్యాంశాలపై విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవాలన్నారు. మెనూ ప్రకారం పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు పెన్షన్‌లు పెంచాలి

చిన్నగూడూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త:



గత ఎన్నికల మెనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్‌లు పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో తహశీల్దారు సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల హామీలో భాగంగా వృద్ధులకు 2వేల నుండి నాలుగు వేలు, దివ్యాంగులకు నాలుగు వేల నుండి ఆరు వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని పార్టీ అధికారంలో వచ్చి సంవత్సరంన్నర దాటినా ఆ ఊసె ఎత్తడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచి వారికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, మల్లయ్య, వీరన్న, వెంకన్న, లింగయ్య, యశోధ, సుకమ్మ, ఎల్లయ్య, పూలమ్మ, బుజ్జి, మేరీ, ఎల్లమ్మ, సరోజ, మల్లయ్య, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చిన్నగూడూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త:

మండలంలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు గునిగంటి మోహన్ కోరారు. సోమవారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలు అమలయ్యేంత వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం మాట్లాడుతూ కార్మికులు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు జినుక వీరప్పయ్య, నామరాజు, పట్ల కుమార్, కార్మికులు కాసిం, ప్రశాంత్, చిన్నయ్య, కన్నా, వెంకన్న, వెంకట్రాది, రహీం, భాష, సైదులు, రాములు, శ్రీనివాస్, వెంకన్న, సాయిలు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## గార్లలో బొడ్డెమ్మ పండుగ సందడి

గార్ల, సెప్టెంబర్15, ప్రభాతవార్త:



గార్ల మండలకేంద్రంలో సోమవారం బొడ్డెమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. పురాతనకాలంలో మహిళలు బతుకమ్మ పండుగ కంటే ముందు బొడ్డెమ్మ పండగ ఆడేవారని, మట్టితో భూమిని అలికి ముగ్గులు వేసి పీఠం మీద బొడ్డెమ్మ గద్దెను తయారుచేసి వేడుకలను నిర్వహించారు. ఈ పండుగలో బతుకమ్మను బిడ్డగా, బొడ్డెమ్మను కూతురుగా చెప్పుకుంటారు. ఈ సందర్భంగా స్థానిక కొలిమిట్టబజార్‌లో మహిళలు ఆటపాటలతో నిర్వహించుకున్నారు. మహిళా సంఘం నాయకురాళ్ళు శ్రీలక్ష్మి, హైమ, కవితలు తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జ్యోతి, కవిత, హైమ, సరిత, ఉమ, భద్రమ్మ, వెంకటమ్మ, నాగమణి, స్వరూప, శ్రీలక్ష్మి, లక్ష్మి, మాధవి, పద్మ, అనిత, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

గార్ల, సెప్టెంబర్15, ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కారం కొరకు నేడు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు గార్ల సబ్‌స్టేషన్ పరిధిలో కస్టమర్ గ్రీవెన్స్ రిడ్రెసల్ ఫోరం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారి వెంకటగోపాల వారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో బిల్లింగ్, మీటరు మార్పు, కొత్త కనెక్షన్‌లు, వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, లైన్ మరామత్తులు, సర్వీస్ కనెక్షన్‌ల వంటి సమస్యలపై వినియోగదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

మరిపెడ, సెప్టెంబర్15, ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సోమవారం మండలంలోని గుండెపూడి, బుర్హాన్‌పురం, అనేపురం, వెంకంపాహడ్, గిరిపురం, బావోజిగూడెం, నీలికుర్తి, ఎల్లంపేట, మరిపెడ బంగ్లా, అబ్బాయిపాలెం గ్రామాల్లో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనన్నారు. ఈ నెల 17న మహబూబాబాద్ జిల్లాలో జరిగే సాయుధ పోరాట వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. బాణాల రాజన్న, రాజశేఖర్, షరీఫ్, సురేష్, సోమన్న, అనంతచారి, ఎల్లయ్య, వీరేంకులు, ఋషి, మస్తాన్, లక్ష్మారెడ్డి, మహేష్, రామన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని అధ్యయనం చేయాలి

**కరస్పాండెంట్ రాజ్ మహమ్మద్.**

చిట్యాల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని విద్యార్థులు అధ్యయనం చేయాలని మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ కరెస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ అన్నారు. విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఇంజనీరింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఇంజనీర్లుగా తయారు కావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రికి మించిన మహానటి మాజీమంత్రి సత్యవతి

మరిపెడ, సెప్టెంబర్15, ప్రభాతవార్త:



మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నటి సావిత్రిని మించారని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి అడిగిన వెంటనే అధికారులు 10బస్తాల యూరియా ఆమె ఇంటికి పంపించారన్నారు. మాజీ మంత్రి మాత్రం ప్రభుత్వాన్ని బదనాం చేయాలని కొంతమంది మహిళలను వెంటబెట్టుకొని క్యూలైన్లో నిల్చొని డ్రామాలు ఆడారని విమర్శించారు. యూరియా కొరతకు కారణమైన కేంద్రాన్ని విమర్శించకుండా కాంగ్రెస్‌పార్టీపై విమర్శలు చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## పోషణ్ బి పడాయి బి కార్యక్రమాలను విధిగా నిర్వహించాలి

చిట్యాల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



పోషన్ బి పడాయి బి కార్యక్రమంలో భాగంగా మండలంలోని జూకల్ రైతు వేదిక లో సోమవారం చిట్యాల, టేకుమట్ల మండలాల అంగన్వాడి టీచర్స్ తో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపర్వైజర్లు జయప్రద, సరోజన లు హాజరై మాట్లాడారు సెంటర్ల పరిధిలోని, మూడు ఏళ్లు నిండిన, ఆరు సంవత్సరాల వరకు ఉన్న బాలబాలికలను ప్రీ ప్రైమరీ స్కూల్లో చేర్పించాలని కోరారు. ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో నీ బాల బాలికలకు, ఆరోగ్య సూత్రాలతో పాటు, పౌష్టికాహారం అందించాలని తెలిపారు. చదవడం, రాయడం, లాంటి కౌశలాలను సాధించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోషన్ బి పడాయి బి కార్యక్రమాలను బుధవారం వరకు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి, రవీందర్, రాజేశ్వరి, రెండు మండలాలకు చెందిన వందమంది అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయస్వామి ఆలయానికి విరాళాల వెల్లువ

చిట్యాల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

మండలంలోని ఎలేటి రామయ్య పల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి వేరువేరుగా విరాళాలు అందజేశారు. గ్రామానికి చెందిన ఏలేటి శ్రీనివాస్, నాగరాజు ల తండ్రి రామ్ రెడ్డి లు రూ 1.11 లక్షల 116 లు , అలాగే పుత్తూరి వెంకటమ్మ సమ్మిరెడ్డి దంపతులు రూ లక్ష 116 లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసి తమ దైవభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కనుకుల శ్రీనివాస్ రెడ్డి, మద్రి నరేష్ కుమార్ యాదవ్, బుర్రి తిరుపతి యాదవ్, ఏలేటి జైపాల్, పంచ కుమార్, పెద్దిరెడ్డి రాజు దాతలు పాల్గొన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే

భూపాలపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త




వరల్డ్ ఇంజనీరింగ్ డే సంధర్భంగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి విప్లవాత్మక సేవలు అంధించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. జిఎం మాట్లాడుతూ, ఇంజనీరు వృత్తి దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. వాస్తవంలోనే ఇంజనీర్లు సాంకేతిక విజ్ఞానం మరియు నూతన ఆవిష్కరణల ద్వారా సమాజానికి సుస్థిరత, జలసంరక్షణ, ఇంధన పరిరక్షణ వంటి ముఖ్యమైన సేవలు అందిస్తుంటారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు. ఆయన సృష్టించిన సిస్టమ్స్ మరియు ఆవిష్కరణలు ఇప్పటికీ ప్రజల జీవితాలలో మహత్తరమైన వ్యాప్తి పొందాయి. ఈ రోజు ఇంజనీర్ల కృషిని స్మరించుకొని, యువతలో నూతన ఇంజనీర్ తరాన్ని ప్రేరేపించాల్సిన సమయం అని జిఎం అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలోనూ ఇంజనీర్ వర్గం సమర్థంగా, నూతన సాంకేతికతలపై దృష్టి పెట్టి, సమాజాభివృద్ధికి మరింత హేతుబద్ధమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముగ్గురు ఇంజనీర్ అధికారులకు ఈ .శ్రీనివాస్ ఓసీ 3 త్రీ మేనేజర్, ఏ.బాలరాజు ఎస్.ఇ (సివిల్), ప్రదీప్ కుమార్ , ఏరియా పర్చేస్ అధికారి వీరికి జిఎం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సేఫ్టీ జిఎం మధుసూదన్, ఏరియా ఎస్ ఓ టు జి ఎం ఎస్.కవీంధ్ర , ఇతర ఉన్నతధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయ ముట్టడి

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు**

**అంబాల చంద్రమోళి మాదిగ**

టేకుమట్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



టేకు మట్ల మండలంలోని తాసిల్దార్ కార్యాల యాన్ని ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు, వితంతు, చేనేత ,బీడీ కార్మికుల ,వికలాంగుల, పెన్షన్లను పెంచాలని. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమోళి మాదిగ హాజరై ధర్నా, ర్యాలీ నిర్వహించి. తాసిల్దార్ కే విజయలక్ష్మి ్మ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమోళి మాదిగ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వృద్ధులకు, వికలాంగులకు ,వితంతులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, గీతా కార్మికులకు పెన్షన్లను అదనముగా 2000 పెంచుతామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధులకు 4000 పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్ పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎద్దేవ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామచందర్ మాదిగ, అక్కల రాజయ్య మాదిగ, వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు అంబుల కుమార్, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు అంబాలసారయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అక్కల భద్రయ్య మాదిగ, కొంద్ర తిరుపతి మాదిగ, బోయిడికిష్టయ్య మాదిగ, వివిధ గ్రామాల వృద్ధులు, వికలాంగులు, ఒంటరి స్త్రీలు, వితంతులు



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం పరామర్శించారు. తిరుమలాపురం గ్రామంలో కనుకుంట్ల రాజమ్మ, భావు సింగ్ పల్లి ఎస్సీ కాలనీలో రోడ్డు ప్రమాద మృతులు కోడెపాక నరసయ్య, కలువల సంజీవ్, మండల కేంద్రానికి చెందిన సిఐఎస్ఎఫ్ జవాను ఆరెపల్లి రమేష్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య,మాజీ ఎంపీటీసీ దబ్బేట అనిల్, మృతుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య**

చిట్యాల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మంకాల యాదగిరి లు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తాలో ఆవిర్భావ దినోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను వారు సంఘం నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21న ఉమ్మడి వరంగల్ జిల్లా, 26న జయశంకర్ భూపాలపల్లి జిల్లాల వ్యాప్తంగా 49వ ఆవిర్భావ దినోత్సవాలను కుల, మత, పార్టీలకతీతంగా అంబేద్కర్ వాదులంతా ఘనంగా నిర్వహిస్తూ, అంబేద్కర్ భావజాలాన్ని తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు దూడపాక సాంబయ్య, అంబేద్కర్ యువజన సంఘం సంగెం మండల కన్వీనర్ పుల్ల పైడి నాయకులు సునీల్ మాంకాల మొగిలి, గుర్రం అశోక్, కట్టుకూరి నరసయ్య, పుల్ల పైడయ్య, పోచాలు, సురేందర్, పాముకుంట్ల చందర్, ఏక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతపై జనరల్ మేనేజర్ ( సెక్యూరిటీ ) సమీక్ష

భూపాలపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని అన్ని చెక్ పోస్ట్ లను జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) లక్ష్మీ ్మనారాయణ సోమవారం తనిఖీ చేశారు. భూపాల్ పల్లి ఏరియాలోని గనులు డిపార్ట్మెంట్ లతోపాటు పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీ చేసి సెక్యూరిటీ నిబంధనలు పాటిస్తున్న క్రమంలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భద్రతను పటిష్టం చేయడానికి పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా, త్వరలో 64 అత్యాధునిక ఫ్యాబ్రికేటెడ్ చెక్ పోస్ట్ గదులను కొనుగోలు చేసి, వాటిని ఏరియాలకు పంపిస్తామన్నారు. అంతేకాకుండా, భద్రతా విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అతిత్వరలో 200 మంది కొత్త సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోనున్నట్లు తెలిపారు. పర్మనెంట్, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా, నిరక్ష ్యం లేకుండా నిర్వహించాలని ఆయన సూచించారు.

## బదిలీ పై వెళ్తున్న ఉద్యోగికి జర్నలిస్ట్ ల ఘన సన్మానం

భూపాలపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల శాఖలో గత మూడు సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్ గా విధులు నిర్వర్తిస్తున్న హనుమంత్ నాయక్ ఇటీవల హసన్ పర్తి మండలం దేవన్నపేటకు గ్రామ పాలన అధికారిగా బదిలీ అయ్యారు. సోమవారం భూపాలపల్లి జర్నలిస్టులు శాలువాకప్పి ఘనంగా సన్మానించి వారి అందించిన సేవలను కొనియాడారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యూ.జే.ఐ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్, సంయుక్త కార్యదర్శులు కడపాక రవి, బొల్లపెల్లి జగన్ , చంద్రమోళి హెచ్ 143 జిల్లా నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు వృత్తి శిక్షణ పరీక్షలు

భూపాలపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వృత్తి శిక్షణ కోర్సులకు హాజరైన మహిళలకు రాత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక సుభాష్ కాలనీ ఎండి క్వార్టర్స్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఇందులో మొత్తం 148 మంది మహిళలు హాజరై టైలరింగ్ ,ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, డిటిపి , జ్యూట్ బ్యాగ్ ,కోర్సుల పరీక్షకు హాజరయ్యారు . ఈ పరీక్ష ప్రారంభించడానికి ముఖ్య అతిధిగా భూపాలపల్లి పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి మాట్లాడుతూ... మహిళలు శిక్షణ పొందిన తర్వాత . స్వయంగా ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమంలో ముందు ఉంటుందని ఇకపై అనేక కార్యక్రమాలు చేపట్టే ఆలోచనలో ఉందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ శివకుమార్, భూపాలపల్లి సేవా సమితి కోఆర్డినేట్ ఆఫీసర్, పి.శ్రావణ్ కుమార్, ఖాదీ గ్రామోద్యోగ్, రాజు, సేవా సెక్రెటరీ, రుబీన, సేవా ఫ్యాకల్టీలు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మీయత సేవా సొసైటీ కి అవార్డు

భూపాలపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో మదర్ సర్వీస్ సొసైటి గత 8 సంవత్సరముల నుండి ఆత్మీయత సేవా సొసైటి, భూపాలపల్లి లో చేస్తున్న సేవా కార్యక్రమములను గుర్తించి ఎన్టీఆర్ నేషనల్ అవార్డు ను ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యన మహేందర్ కు బహుకరించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు బయ్యన మహేందర్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి ముఖ్యకారకులైన సొసైటి సభ్యులకు, సొసైటి దాతలకు, మిత్రులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. అలాగే ఈ అవార్డు తో మరింత బాధ్యత పెరిగినది అని తెలియజేయడం జరిగినది. ఆత్మీయత సేవా సొసైటికి లభించిన మూడవ నేషనల్ అవార్డు అని అధ్యక్షులు బయ్యన మహేందర్ వెల్లడించారు.

## ఎన్ఎస్ఎస్ లో భాగంగా యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీ

*ధర్మసాగర్ సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):*




ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామంలో పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్ యూనిట్1)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా 3వ రోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉదయం ఉనికిచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గ్రామంలోకి యాంటీ డ్రగ్ అవేర్నెస్ ర్యాలీని (మాదకద్రవ్యాల వ్యతిరేక జాగ్రత్త ర్యాలీ) నిర్వహించి మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. మధ్యాహ్నం ప్రత్యేక ఉపన్యాసం లో భాగంగా ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వరంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. శ్యామ్ సుందర్ విచ్చేసి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ద్వారా పిల్లలను బాల కార్మికులుగా భిక్షగాళ్లుగా తయారు చేస్తున్నారని అమ్మాయిలను మాయమాటలతో బలవంతంగా వ్యభిచారం లైంగిక బానిసత్వం వంటి వాటికి గురి చేస్తున్నారని దీనిని ఎదుర్కోవడానికి అనేక చట్టాలు పోలీసులు ప్రభుత్వ సంస్థలు స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయని ఆపదలో ఉన్నప్పుడు టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలనివివరించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి ఇ కవిత రామా రత్నమాల డా. వి మమత జడ్పీహెచ్ఎస్ ఉనికి చర్ల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు ఎస్ఐ యం సుధాకర్ ఉమెన్ ఏఎస్ఐ యం భాగ్యలక్ష్మి ్మ పోలీస్ కానిస్టేబుల్ జి రామారావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం




*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 178 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని హాస్టల్స్ ను జిల్లా అధికారులు తనిఖీచేయాలని, పనికి నివేదికను అందజేయాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో... హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ నుండి నిర్వహించనున్న రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు పోషణ మాసం కార్యక్రమం అమలు చేయడం గురించిన వివరాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి వివరించారు. జిల్లా వ్యాప్తంగా పోషణ మాసం కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమాలలో రోజువారిగా ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, జడ్పీ సీఈవో రవి, డీఈఓ వాసంతి, మెప్మా పీడీ జోనా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి

*..ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం హనుమకొండ: బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, పద్మాక్షి , వెయ్యి స్తంభాల దేవాలయాల ప్రధానార్చకులు శంకర శాస్త్రి, గంగు ఉపేంద్ర శర్మ, పోలీస్ శాఖ నుండి హనుమకొండ ఏసిపి నరసింహారావు, వైద్య ఆరోగ్యశాఖ నుండి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ నుండి ఎస్ఈ మధుసూదన్, ఆర్ అండ్ బి శాఖ నుండి ఈఈ సురేష్ బాబు తమ తమ శాఖల తరపున చేసే ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని, అదే రోజున జిల్లాలోని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద ఘనంగా బతుకమ్మ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు కాబట్టి ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను బందోబస్తుకు కేటాయించాలన్నారు. అదేవిధంగా తాగునీరు అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో కూడా బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

## శివాల మర్రిచెట్టును పరిశీలిం చిన ఎమ్మెల్యే

*ఐనవోలు,ప్రభాతవార్త*

పురాతనమైన ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఐలోని శ్రీ మల్లికా ర్జున స్వామి దేవస్థానం ఒకటి. ఆలయ సమీపంలో సుమారు వందేళ్ళ చరిత్ర కలిగిన మర్రిచె ట్టు దగ్గర స్వామివారి భక్తులు, శివసత్తుల వేషధారణ వేసుకొ ని మర్రిచెట్టు చుట్టూ ప్రదక్షణ చేసిన అనంతరం స్వామివారి ని దర్శించుకోవడం ఆనవాయి తీగా వస్తుండడంతో శివాలర్రి చెట్టుగా పేరొందింది. కాగా ఇ టీవల కురిసిన వర్షాల కారణంగా శివాలమర్రి చెట్టు నేలకొరి గింది. ఇట్టి విషయాన్ని తెలుసు కున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరా జు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని ర వీందర్ రావుతో కలిసి శివాల మర్రి చెట్టును సందర్శించి పరి శీలించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడారు. భక్తుల విశ్వాసానికి అనుసంధానమై న శివాల మర్రిచెట్టును మళ్లీ పున ప్రతిష్టాపన చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, ఈవో కె. సుధాకర్, ఆలయ ధర్మకర్తలు, నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలిఏఐడీఎస్ఓ, పిడిఎస్యు, డిఎస్ఏ ఆధ్వర్యంలో ములుగు రోడ్డు వద్ద ధర్నా

*సెప్టెంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:సోమవారం హనుమకొండలోని ములుగు రోడ్డు జంక్షన్ వద్ద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఏఐడీఎస్ఓ, పిడిఎస్యూ, డిఎస్ఎ ఆధ్వర్యంలో ఐటిఐ కాలేజీ నుండి పెద్ద ఎత్తున విద్యార్థుల తో ములుగు రోడ్డు జంక్షన్ వద్దకు ర్యాలీ తీసి ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు మర్రి మహేష్, ఉప్పుల శివ, మధు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ పెద మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే 8000వేల కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా విద్యా సంస్థలలో హాజరు శాతం ఉండాలని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుంది అన్నారు. ఇదే తరుణంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తో చదువుతున్న విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాక పేద విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు రాజ్ కుమార్, అభినయ్, సునీల్, వంశి, రాకేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ మేరకు ఫించన్లు పెంచాలి

*పరకాల సెప్టెంబర్ 15 (ప్రభాత వార్త )*



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అంకిల్ల రాజు డిమాండ్ చేశారు. అన్ని రకాల పింఛన్లను పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీని వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్, ఎంఎస్పీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పరకాల మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రెండు వేల పెన్షన్ 4 వేలు అదే విధంగా 4వేల పెన్షన్ 6కి, నరాల బలహీనత కలిగిన వారికి 15000 పెన్షన్ పెంచి ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 22 నెలలు గడుసస్తున్నా ఇప్పటివరకు పెంచిన దాఖలాలు లేవన్నారు. పెన్షన్స్ పెంచకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కో ఇంచార్జ్ సుంచు రజిని కుమార్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు చిలుకకుమారస్వామి, ఒంటేరు సమ్మయ్య, ఒంటేరు గోపి, సారయ్య, భద్రయ్య, మొగిలి, పెన్షన్ దారుల హక్కు పోరాట సమితినాయకులు హేమ, పూల, సారమ్మ, రజిత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే

*పరకాల సెప్టెంబర్ 15 (ప్రభాత వార్త)*

మోక్షగుండం విశ్వేశ్వరయ్యను నేటితరం ఇంజనీరు ఆదర్శంగా తీసుకోవాలని పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ దినోత్సవాన్ని సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీ రాజ్ ఏఈ నోముల శ్రీలత, హౌసింగ్ ఏఈ పోకల ఆకాంక్ష లను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ విశ్వేశరయ్య ఎన్నో బహుళార్థ సాధక ప్రాజెక్టులను, డ్రైనేజీలను రూపుదిద్ది భావితరానికి ఇంజనీరింగ్ వ్యవస్థలో దిశా నిర్దే శం చేశారన్నారు. దేశంలోని జలాశయాల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. ప్రపంచంలోనే తొలిసారి ప్రాజెక్టులకు ఆటోమేటిక్ వరద గేట్లు తెరిచే విధానాన్ని ఆవిష్కరణ చేశారన్నారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు శైల శ్రీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల ఆత్మలక్షణకు కిక్ బాక్సింగ్ ఎంతో అవసరం

### డి వై ఎస్ ఓ సత్యవాణి

*సెప్టెంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:కే లో ఇండియా కిట్ బాక్సింగ్ సిటీ లీగ్ ఛాంపియన్షిప్ (గర్ల్స్) 2025 బాలికల ఆత్మరక్షణకు ఎంతో అవసరమని డి వై ఎస్ ఓ సత్యవాణి అన్నారు. ఇలాంటి క్రీడలు సెల్ఫ్ డిఫెన్స్ గా ఎంతో అవసరమని క్రీడల వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ విలువలతో కూడిన మంచి భవిష్యత్తు ఉంటుందని వరంగల్ జిల్లా డి వై ఎస్ ఓ సత్యవాణి అన్నారు. వరంగల్ జిల్లాలో మొట్టమొదటిసారిగా హనుమకొండ కిక్ బాక్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేలో ఇండియా కిక్ బాక్సింగ్ సిటీ లీగ్ ఛాంపియన్షిప్ (గర్ల్స్) 2025 వరంగల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి వై ఎస్ ఓ సత్యవాణి, వరంగల్ జిల్లా ఒలంపిక్ సెక్రెటరీ కైలాష్ యాదవ్, డాక్టర్ శ్రీ లక్ష్మి ్మ మరియు తెలంగాణ కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, సెక్రెటరీ మహిపాల్ హనుమకొండ కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ బండారి సంతోష్, సెక్రెటరీ తిరుపతి వరంగల్ ప్రెసిడెంట్ మణికంఠ సెక్రెటరీ వెంకటెష్ లేడీ కొచ్ వైష్ణవి, ఆసియా తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలో గానుతెలంగాణ వ్యాప్తంగా 20 జిల్లాల నుండి సుమారు 350 మంది బాలికలు పాల్గొన్నారు.

